PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 160, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 31 - జూలై - 2026 , వెల రూ.5/-

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి



ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

విమానాశ్రయ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ప్రజలకు మంత్రుల విజ్ఞప్తి

లక్షలాది మంది రాక నేపథ్యంలో స్థానిక నేతలకు మంత్రుల దిశానిర్దేశం

అమరావతి : భోగాపురంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయం అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ చారిత్రక ఘట్టాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉత్తరాంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ జనసమీకరణపై దిశానిర్దేశం : ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం, నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా..2లో

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా



తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా

భారీ వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో వాగులు, నదులు, చెరువులు

ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి.

పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయాయి.

తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. మిగతా..2లో

## తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు




- పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి : 'రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణం', వారికి ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?
# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

- సీదిరి పరామర్శకు జగన్ వెళ్లడంపై సీఎం ఆగ్రహం
- వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం మండిపాటు



అమరావతి : వ్యవస్థలు నిర్మాణం చేసేవాళ్లు, చట్టాలను గౌరవిస్తూ న్యాయనికి లోబడి నడుచుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని, కానీ గొడ్డలి పార్టీ నేతలు అందుకు భిన్నమని సీఎం అభిప్రాయపడ్డారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్సీ అధినేత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సీఎం ఆగ్రహం: సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు రేపు జగన్ జైలు బాట పడుతున్న విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్న వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారని చంద్రబాబు నిలదీశారు. వైఎస్సార్సీపీది హింసాప్రవృత్తి: మిగతా..2లో

## నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్



- ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా వన్యప్రాణి ప్రేమికులకు పవన్ శుభాకాంక్షలు
- జాతీయ జంతువు పులిని కాపాడుకుందామని పిలుపునిచ్చిన పవన్
- ఏపీలో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలిందన్న పవన్

అమరావతి : రాష్ట్రంలో పులుల సంరక్షణతో పాటు వాటి సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

## జైలైనా సరే స్వదేశానికే.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా




- అరెస్టు కావడం, జైలు లేదా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ..
- ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ నాటికి స్వదేశానికి వెళ్లాలని నిశ్చయించుకున్నానని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పునరుద్ఘాటించారు.

ఢిల్లి : రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంతో పదవికి రాజీనామా చేసిన 2024 ఆగస్టులో బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు పారిపోయి వచ్చిన హసీనా.. ప్రస్తుతం న్యూఢిల్లీలో

## ఎన్నిసార్లు చెప్పాలి'- జమ్మూకశ్మీర్ ,
# లద్ధాఖ్ భారత్ లో అంతర్భాగమే

- జమ్మూకశ్మీర్ , లద్ధాఖ్ పై తప్పుడు సమాచారం వ్యాప్తి
- ఆ ప్రాంతాలు భారత్ లో అంతర్భాగమేనని స్పష్టం చేసిన విదేశాంగ మంత్రిత్వశాఖ




ఢిల్లి : జమ్మూకశ్మీర్ పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఓ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్ ను షేర్ చేస్తూ, "నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి?" అనే క్యాప్షన్ ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్ , లద్ధాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్ స్టా పోస్టులో "జమ్మూకశ్మీర్ , లద్ధాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది" అని తేల్చిచెప్పింది. "ప్రస్తుతం పాకిస్థాన్ అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్ లో ఉన్న జమ్మూకశ్మీర్ , మిగతా..2లో

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్
# విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా




ఢిల్లి : యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. 'వుయ్ వాంట్ జస్టిస్' అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది




- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా...

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు
# సుప్రీంకోర్టులో భారీ ఊరట

- తెలంగాణలోని కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది.
- కేంద్ర పర్యావరణ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండాన్ని రద్దు చేసినప్పటికీ..
- ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.



హైదరాబాద్, జులై 29: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఓఎం)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. దీంతో తెలంగాణలో కొనసాగుతున్న మిగతా..2లో

## సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి



సర్ ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

ఢిల్లీ, జులై 29 : ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు. బీఎల్‌ఏలు బాగా పనిచేస్తున్నారని అభినందించారు. మిగతా..2లో

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?

# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింస ప్రవృత్తి ఆ పార్టీదన్నారు. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య 15 వేల సీసీ కెమెరాలు రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తే వైఎస్సార్సీపీ హయాంలో వాటిని నిర్వీర్యం చేశారన్నాకు. కూటమి అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరించామన్నారు. నేరస్థుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో ఫాస్టర్ ప్రవీణ్ చనిపోతే హత్యగా చిత్రీకరించి రాజకీయ బురద చల్లారన్నారు. నేరస్తులకే ఆయన అండ: సీసీటీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోకముడిచారని వ్యాఖ్యానించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారన్న చంద్రబాబు, ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని ఆరోపించారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ ఉందని దుయ్యబట్టారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క

ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(దీూూ)లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం..

కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ – ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది.

## జైలైనా సరే స్వదేశానికే'.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా

ఓ రహస్య ప్రాంతంలో ఉన్న సంగతి తెలిసిందే. స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె చెప్పారు. 'నన్ను చంపొచ్చు.. అరెస్ట్ చేయొచ్చు.. జైల్లో పెట్టొచ్చు' అని ఏఎఫ్‌పీ అడిగిన ప్రశ్నలకు మెయిల్ ద్వారా ఆమె సమాధానం ఇచ్చారు. 'అక్కడకు వెళ్తే నా పరిస్థితి ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు. అయినా, నా ప్రజలు నన్ను పిలుస్తున్నారు కాబట్టి నేను తిరిగి వెళ్లాలనుకుంటున్నాను.. " అని ఆమె అన్నారు. తాను, తన రాజకీయ మిత్రులు ప్రవాసం నుంచి తిరిగి వచ్చి బంగ్లాదేశ్‌లోని కోర్టులను ఎదుర్కొంటామని హసీనా ఇటీవల రాయిటర్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. "ఒకవేళ మరణమే వస్తే.. అది నా దేశం మట్టిలోనే రావాలని కోరుకుంటున్నానని, ఎక్కడైతే తన తల్లిదండ్రులు సమాధులు ఉన్నాయో? ఎక్కడైతే వారి రక్తం చిందిందో అక్కడే కన్నుమూయాలనేది నా కోరిక' అని హసీనా స్పష్టం చేశారు. జులై 2024లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల నేతృత్వంలో జరిగిన నిరసనలపై షేక్ హసీనా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, 15 ఏళ్ల ఆమె పాలన ముగియడానికి దారితీసిన ఘటనలపై బంగ్లాదేశ్‌కు చెందిన 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఆమెకు మరణశిక్ష విధించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు రిజర్వేషన్లను కల్పించడాన్ని యువత తీవ్రంగా వ్యతిరేకిస్తూ వీధి పోరాటాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆందోళనకారులపై భద్రతా దళాలు ఉక్కుపాదం మోపడంతో చివరకు దేశవ్యాప్త ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా రూపాంతరం చెందింది. నెలల పాటు కొనసాగిన నిరసనల్లో వందల మందిని నిర్బంధించగా.. ఈ ఘటనల్లో వేలాది మంది గాయపడ్డారు. చివరకు ఆందోళనలు తీవ్రమై దేశం మొత్తం వ్యాప్తిచెందడంతో ఆగస్టు 2024లో ఆమె రాజీనామా చేసి, ప్రాణాలు కాపాడుకోడానికి బంగ్లాదేశ్‌ను వీడారు. అనంతరం మొహమూద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం హసీనా, ఆమె క్యాబినెట్‌లో మంత్రులకు వ్యతిరేకంగా పలు క్రిమినల్ కేసులు నమోదుచేసింది. తర్వాత ఆమె పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం విధించి, అదే సమయంలో పలువురు సీనియర్ పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించి, తారిక్ రెహమాన్ నూతన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. షేక్ హసీనా, ఆయన తల్లి ఖలేదా జియా మధ్య ఆధిపత్యంలో దశాబ్దాల పాటు సాగిన రాజకీయాల తర్వాత.. ఎన్నికైన మొదటి పురుష ప్రధానమంత్రిగా నిలిచారు. వారి ఇరువురి మధ్య దశాబ్దాల పాటు సాగిన వైరాన్ని 'బ్యాటిల్ ఆఫ్ బేగమ్స్'గా వర్ణిస్తుంటారు.

## బొగ్గు బ్లాక్ అలొకేషన్ కేసు- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఈ మేరకు సీజేఐ నేతృత్వంలోని బెంచ్ నిర్ణయం- ఈ కేసులో మన్మోహన్ సింగ్‌కు సీబీఐ క్లీన్‌చిట్- కేసు కొనసాగించిన ట్రైల్ కోర్టు తీరును తప్పు పట్టిన బెంచ్

ఢిల్లి : మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. 2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపునకు సంబంధించిన కుంభకోణం కేసులో ఆయనకు క్లీన్ చీట్ ఇచ్చింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును పరిశీలించి, ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లను బుధవారం రద్దు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. కేసును పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు న్యాయమూర్తికి ఎటువంటి కారణం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మన్మోహన్ సింగ్ మరణించిన నేపథ్యంలో ఈ అప్పీల్‌ను కొట్టివేసే అవకాశం ఉన్నప్పటికీ, ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసిన అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం పేర్కొంది. అయితే, సీబీఐ సమర్పించిన క్లోజర్ రిపోర్టులను తిరస్కరించి, నిందితులకు సమన్లు జారీ చేయాల్సిన అవసరం స్పెషల్ కోర్టు జడ్జికి ఎంతమాత్రం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయ ప్రమాణాల ప్రకారం ఈ వ్యవహారాన్ని పరిశీలించామని వివరించింది. 2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు గనికి సంబంధించిన కేసు ఇది. అయితే, ఆ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ బొగ్గు, గనుల శాఖల బాధ్యతలను కూడా చూశారు. అప్పట్లో ఈ కేటాయింపులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో సీబీఐ విచారణ ప్రారంభించింది. ఈ కేసులో మన్మోహన్ సింగ్‌తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్‌తో పాటు మరో ముగ్గురిని ప్రత్యేక సీబీఐ కోర్టు నిందితులుగా పరిగణిస్తూ సమన్లు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, విచారణ ప్రారంభ దశలోనే సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మరోవైపు, ప్రజాప్రతినిధిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటే చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తప్పనిసరి అని అప్పట్లో మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు విషయంలో తాను ఎలాంటి నేరపూరిత ఉద్దేశంతో వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ కేసులో సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో పరాఖ్, బిర్లా, మెస్సర్స్ హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇతర వ్యక్తుల పేర్లను చేర్చింది. ఆ తర్వాత ఏజెన్సీ కోర్టులో నివేదికను దాఖలు చేయగా కోర్టు దానిని స్వీకరించడానికి నిరాకరించింది. మన్మోహన్ సింగ్‌ను, అప్పటి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లోని కొందరు ఉన్నతాధికారులను, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కె.ఎ. నాయర్, ప్రైవేట్ సెక్రటరీ బి.వి.ఆర్. సుబ్రమణ్యంతో సహా విచారించాలని కోర్టు సీబీఐని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్, అలాగే ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురికి కూడా ఉపశమనం లభించింది. గతకొంతకాలంగా వీరిపై కొనసాగుతున్న క్రిమినల్ చర్యలకు ముగింపు పలికినట్లయింది. ఇదిలా ఉండగా, భారత 13వ ప్రధాని అయిన మన్మోహన్ సింగ్

# తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పొగాకు ధరల పతనంపై ఇటీవల తీవ్ర విమర్శలు చేశారు. పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని ఆయన హితవు పలికారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి గురయ్యే అవకాశం ఉందని, కనీసం అదైనా ఆలోచించు జగన్మోహన్ రెడ్డి' అంటూ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పొగాకు రైతులను గతంలోనూ, ఇప్పుడూ సక్రమంగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు అండగా ఉంటున్నాం: 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి 20 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ. 270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామన్నారు. కేంద్రంతో సంప్రదింపులు పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులకు కేజీకి 20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామన్నారు. అలాంటి స్టేట్ మెంట్లు వద్దు: పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ. 188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలు జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని నిలదీశారు. 'జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయి, వారిని మభ్యపెట్టడానికే చేసే నీ స్టేట్‌మెంట్లు మానుకోవాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు.

# నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

వన్యప్రాణి ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2010లో పులుల సంరక్షణ కోసం చేసిన సంకల్పాన్ని అమలు చేస్తూ, జాతీయ జంతువు పులిని కాపాడుకుందామన్నారు. పులులను సంరక్షించడం అంటే మన అడవులను, జల వనరులను, వన్యప్రాణులను, భావితరాలకు అందించాల్సిన సహజ వారసత్వాన్ని కాపాడటమని తెలిపారు. నల్లమల అడవులో పులి గర్జన: జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. నల్లమల అడవుల్లో పులి గర్జన శాశ్వతంగా ఉండేలా చేయడమే లక్ష్యమని పవన్ తెలిపారు. మన దేశంలోనే 75 శాతం పులులు: "ప్రాజెక్ట్ టైగర్" వంటి కార్యక్రమాల ద్వారా నేడు ప్రపంచంలోని పులులలో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయన్నారు. ఇది భారతదేశం సాధించిన అపూర్వ పర్యావరణ విజయానికి నిదర్శనంగా అభివర్ణించారు. దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణ ప్రాంతమైన నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమన్నారు. తాజా అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలటం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పులుల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అలాగే వేట నిరోధక వ్యవస్థను బలోపేతం చేశామని వివరించారు. డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లు, ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అటవీ ప్రాంతాల నిఘాను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు: తూర్పు కనుమల్లో పులుల జనాభాను పెంచేందుకు మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ పరిధి నుంచి 2 ఆడ పులులను, మధ్యప్రదేశ్ నుంచి మరో రెండు ఆడ పులులను తీసుకురావడానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో



చర్చించామన్నారు. పులుల సంరక్షణ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా పవన్ అభివర్ణించారు. నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో వేట నిరోధక శిబిరాల సంఖ్యను 89 నుంచి 150కు పెంచామన్నారు. దీనివల్ల సుమారు 800 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ తెలిపారు. పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేస్తోందన్నారు.

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

మొదటి పేజి తరువాయి

ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని మంత్రులు తెలిపారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంత్రులు నారాయణ, రవికుమార్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. జనసమీకరణ, భద్రత, రవాణా ఏర్పాట్లపై స్థానిక నేతలకు పలు కీలక సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. భోగాపురంలో విమానాశ్రయం ఏర్పాటు కావడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. గతంలో అశోక్ గజపతిరాజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దీనికి అడుగులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం : గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో భోగాపురం విమానాశ్రయ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు విమర్శించారు. అప్పట్లో పనులన్నీ నత్తనడకన సాగాయన్నారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. కూటమి రాకతో విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి




అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటి వరకు నగరంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సౌకర్యాల కల్పన కోసం రూ. 36 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. ఈ నిధులతో నగర రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలకు చెక్ : విజయనగరం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. లో-వోల్టేజీ, విద్యుత్ కోతల సమస్యలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాగా, విజయనగరం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్‌లకు స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఆగస్టు 1న ప్రధాని మోదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు జయప్రదం చేయాలి. విజయనగరం అభివృద్ధికి మా ప్రభుత్వం రూ. 36 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ విమానాశ్రయానికి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు గారిని ప్రారంభోత్సవానికి ఆహ్వానించాం. వైఎస్సార్సీపీ హయాంలో ఈ పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం రాకతోనే పనులు శరవేగంగా పూర్తయ్యాయి." -పి. నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి "ప్రధాని సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నియోజకవర్గాల్లో పర్యటించి స్థానిక నేతలకు దిశానిర్దేశం చేశాం. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. అలాగే విజయనగరంలో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం."

# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

మొదటి పేజి తరువాయి



మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్నిసార్లు చెప్పాలి'- జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగమే

లద్దాఖ్ లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

– భారత విదేశాంగ శాఖ

ఫ్యాక్ట్ చెక్ భారత విదేశాంగ శాఖ తన ఎక్స్ ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్ తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్ 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్ కు పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్ అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్ వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు. ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్ తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్ కోట్ , మిర్పూర్ ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

పీఓకేలో నిరసనలు

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, రసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్ వైపు మార్చ్ కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్ 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్ కోట్ లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ పాకిస్థాన్ అధికారులను కోరింది.

# యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్ - విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు. "ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

### జితేంద్రసింగ్, పీఎంవో సహాయ మంత్రి

కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్ కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్ ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

### గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

నేటి శుభోదయ

జనరల్ న్యూస్

శుక్రవారం -31- జులై - 2026

## ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నరసరావుపేట శాఖను సందర్శించిన చైర్మన్ బోనబోయిన కౌశిక్ కృష్ణ



నేటి శుభోదయ నరసరావుపేట, పల్నాడు జిల్లా : 30జూలై ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన కౌశిక్ కృష్ణ యాదవ్ బుధవారం నరసరావుపేట - ప్రకాష్ నగర్ లోని గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ శాఖకు సందర్శించారు. బ్యాంక్ కు నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత బోనబోయిన కౌశిక్ కృష్ణ మొదటిసారి నరసరావుపేటకు రావటం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కొండవీటి శ్రీనివాసరావు, చైర్మన్ బోనబోయిన కౌశిక్ కృష్ణ యాదవ్ ను స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. శాఖ అభివృద్ధికి సంబంధించిన, వ్యాపార లావాదేవీల గురించి చర్చించారు. 1947లో గుంటూరులో ఒక ఉత్పత్తి కొనుగోలుదారుల సంఘంగా రిజిస్టర్ చేయబడిన జిసియూ బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతూ, నేడు 23 శాఖలతో, రూ. 1200 కోట్ల వ్యాపార చేస్తూ మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ .... ఎటువంటి ఐటీ రిటర్న్లు లేకపోయినా 25 లక్షల రూపాయల వరకు గృహ రుణాలు పొందేందుకు సేవలు అందిస్తుందని చైర్మన్ కౌశిక్ కృష్ణ పేర్కొన్నారు. అలాగే, అతి తక్కువ సమయంలో బంగారంపై అత్యల్ప వడ్డీతో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా, ఎటువంటి డిపాజిట్ లేకుండానే .... అత్యాధునిక లాకర్ సదుపాయాన్ని ఇస్తున్నామని వివరించారు. అనంతరం బ్రాంచి అభివృద్ధి కోసం తమ ఖాతాదారుల నుంచి సూచనలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు అభివృద్ధి కోసం చైర్మన్ పలు సూచనలను బ్యాంక్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ సి. అప్పారావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం. సాంబశివరావు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**దళారులను నమ్మొద్దు -- నేరుగా విద్యుత్**

**శాఖలోనే దరఖాస్తు చేయండి: డీఈఈ హెచ్చరిక**






కారంపూడి , జులై 30, పల్నాడు జిల్లా:గురజాల విద్యుత్ శాఖ ఆపరేషన్ సబ్ డివిజన్ పరిధిలోని గురజాల, రెంటచింతల, కారంపూడి మండలాల రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిన నేపథ్యంలో అవసరం ఉన్న రైతులు మాత్రమే విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు."త్వరలో కనెక్షన్లు నిలిపివేస్తారు", "30--40 రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి కనెక్షన్ ఇప్పిస్తాం" అంటూ దళారులు అసత్య ప్రచారం చేస్తూ రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు శాఖ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారులను నమ్మకుండా సంబంధిత ఏఈ కార్యాలయంలో లేదా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్ల కొరత కారణంగా నిబంధనల ప్రకారం అర్హత, చెల్లింపు సీనియారిటీ ఆధారంగా మాత్రమే ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే విద్యుత్ శాఖ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే, ఖాళీగా ఉన్న పంట పొలాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి కాయిల్స్ దొంగిలించే ఘటనలు పెరుగుతున్నందున రైతులు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజ్ఞప్తి చేశారు.

## పల్నాడు జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా డా. చుక్క రత్న మన్మోహన్ నియామకం



నేటి శుభోదయ నరసరావుపేట 30జూలై :పల్నాడు: బాపట్ల జిల్లా డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ చుక్క రత్న మన్మోహన్‌ను పల్నాడు జిల్లా ఇన్‌చార్జి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో)గా నియమిస్తూ ప్రజారోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకంతో పల్నాడు జిల్లా వైద్య, ప్రజారోగ్య సేవల పర్యవేక్షణ బాధ్యతలను డా. చుక్క రత్న మన్మోహన్ స్వీకరించనున్నారు. జిల్లాలో ప్రజారోగ్య కార్యక్రమాలు, టీకాల కార్యక్రమం, వైద్య సేవల సమన్వయం మరింత సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు చేపట్టనున్నట్లు వైద్య వర్గాలు పేర్కొంటున్నాయి.

## ఢిల్లీలోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి టిబెటన్ పార్లమెంట్ ప్రతినిధులు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: న్యూ ఢిల్లీలోని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి ఇంటికి గురువారం టిబెటన్ పార్లమెంట్ ప్రతినిధుల బృందం రాగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సాధర స్వాగతం పలికి ఆహ్వానించారు. టిబెటన్ పార్లమెంట్ ఉపసభాపతి ఖెన్పో సోనం టెన్‌ఫెల్, పార్లమెంట్ సభ్యులు చోడాక్ గ్యాట్సో, గ్యాల్ట్సెన్ చోఎక్యి లు ఢిల్లీలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నివాసానికి విచ్చేసి ఇరు దేశాల మధ్య పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా టిబెటన్ ప్రజలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి, పరస్పర ఆసక్తి కలిగిన విషయాలపై అభిప్రాయాలను పంచుకున్నామని, టిబెటన్ పార్లమెంట్ ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంలో ప్రస్తావించిన అంశాలను తగిన వేదిక ద్వారా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని వారికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు.



## గోవింద నామస్మరణతో వైభవంగా శ్రీగిరి గిరి ప్రదక్షిణ

**– గోపూజలు, పల్లకీ సేవ, గోరింట పండిన చేతుల మహిళలకు భగవద్గీత ప్రసాదం**



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఆషాఢ మాసం బహుళ పాడ్యమి శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీగిరి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తుల గోవింద నామస్మరణతో ఆద్యంతం భక్తి ప్రపత్తులతో వైభవంగా జరిగింది.స్థానిక శ్రీగిరి పాదపీఠం వద్దనున్న బాపూజీ గోశాలలో గోపూజతో పాటు శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, పత్తి మాలలతో అలంకరించిన పల్లకిలో ఇరుదేవేరులతో శ్రీ వెంకటేశ్వర స్వామివారు శ్రీగిరి గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తులను అనుగ్రహించారు. శంఖ, చక్ర తిరునామాలను ధరించిన భక్తులు పద్మనాభుని స్మరిస్తూ పారవశ్యంతో శ్రీగిరి చేరుకుని శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని తాదాత్మ్యం చెందారు.



గోమాత ముందుండగా మంగళ వాయిద్యాల నడుమ భక్తులు భాగవతోత్తముని పల్లకిని భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని "గోరింట పండిన చేతులు" పేరిట గోరింటాకు పెట్టుకున్న మహిళా భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం నుండి అందిన భగవద్గీత పుస్తక ప్రసాదాన్ని కానుకగా అందజేశారు.శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ సేవను నగరంలోని ప్రముఖ సిటీ ఇంజనీరింగ్ కంపెనీ నిర్వాహకులు అచ్యుత పూర్ణచంద్రరావు--లక్ష్మీ సుభాషిణి దంపతులు, వారి కుమారుడు ప్రేమ హృదయ్, కోడలు భానులత నిర్వహించారు. అలాగే మద్దు సురేష్--అరవింద్ లక్ష్మి దంపతులు స్వామివారికి ప్రసాద గంగాళాలను కమిటీకి సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి గిరి ప్రదక్షిణ కమిటీ అధ్యక్షులు రాధా రమణ గుప్తా జంధ్యం, కోశాధికారి వలేటి కృష్ణారావు, సహకార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు ధనిశెట్టి రామునాయుడు, సామి రాఘవేంద్ర, పెనుగొండ శ్రీనివాసరావు, గ్రంధి శ్రీనివాసులు, సుధీర్, నర్మద, తీగల సత్యవతి, దోగిపర్తి మల్లికార్జున, చేవూరి వాసు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించడంలో ప్రభుత్వం వైఫల్యం

**– పంటల బీమా గడువు ఆగస్టు 30 వరకు పొడిగించాలి**

**ఉచిత పంటల బీమా అమలు చేయాలి**

**-- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**




ఏలూరు, నేటి శుభోదయ ::: ఎల్ నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.పంటల బీమా ప్రీమియం చెల్లింపు గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. బుధవారం ఏలూరు అన్నే భవనంలో రైతాంగ సమస్యలపై ఆయన మాట్లాడారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఎల్‌నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు లేకపోవడంతో జూన్‌లో పంటల సాగు సక్రమంగా సాగలేదన్నారు. వర్షాభావం కారణంగా పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ ప్రణాళిక ప్రకటిం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా నమోదు గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలన్నారు.గతంలో మాదిరిగా ఉచిత పంటల బీమా అమలు చేయాలన్నారు.పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు రైతులందరూ పంటలకు బీమా చేయించుకోవాలని సూచిస్తున్నప్పటికీ, నాన్-లోనీ రైతులు మీ సేవా, ఆన్‌లైన్ కేంద్రాల్లో సర్వర్ సమస్యల కారణంగా బీమా నమోదు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జూలై 31తో గడువు ముగియనున్న నేపథ్యంలో రైతుల ప్రయోజనాల దృష్ట్యా గడువును ఆగస్టు 30 వరకు పొడిగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పంటల బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు అందజేసి వడ్డీ లేని పంట రుణాలు అందించాలన్నారు. **వర్జీనియా పొగాకు రైతులను ఆదుకోవాలి.** రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి వర్జీనియా పొగాకు రైతులను ఆదుకుంటామని కిలోకు రూ.20లు వ్యత్యాసపు ధర చెల్లిస్తామని చేసిన ప్రకటన హాస్యాస్పదంగా ఉన్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న కనీస ధరలు కంటే అదనంగానే రైతులకు ధర వస్తున్నదని, ప్రస్తుతం వస్తున్న ధరలు పెట్టుబడి ఖర్చులు కంటే అతి తక్కువగా ఉండటం వలన పొగాకు రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కిలోకు సరాసరి ధర రూ.310 అమలు చేసే చర్యలు చేపట్టాలని, ఈ ధరకు ఎంత తక్కువ వస్తే అంత ధరను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యత్యాసపు ధర అమలు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పోటెత్తుతున్న కృష్ణమ్మ శ్రీశైలం డ్యామ్ కు వరద ప్రవాహం, గేట్లు ఎత్తివేత



అమరావతి, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఏల్‌నినో కష్టాల వేళ బిగ్ రిలీఫ్. వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సమయంలో కృష్ణానది మాత్రం జలకళను సంతరించుకుంటోంది. ఎట్టకేలకు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రారంభమైంది.వానా కాలం మొదలై రెండు నెలలైనా ఇప్పటివరకు ఎగువ నుంచి ఇన్ ఫ్లో రాలేదు. కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. దీంతో, దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది.తెలుగు రాష్ట్రాలను రెండు నెలల కాలంగా ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితు లు ఏర్పడ్డాయి. ఈ సమయంలోనే కృష్ణా నది ఎగువ పరీవాహక ప్రాంతాల్లోకుండపోత వర్షాలు కురుస్తున్నాయి. దీంతోతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. వారం రోజులుగా ఎగువ రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక పరీవాహక ప్రాంతాల్లో విస్తారంగా వానలు పడుతుండటంతో జూరాలకు ఇన్‌ఫ్లో భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జూరాల ప్రాజెక్టుకు 32,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా, అధికారులు క్రస్ట్ గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్లే దాదాపు 30,700 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు దిగువన ఉన్న శ్రీశైలం జలాశయానికి కృష్ణమ్మ వేగంగా చేరుతోంది. మహారాష్ట్ర, కర్ణాటకలోని పశ్చిమ కనుమ ల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో.. జూరాలకు ఇన్‌ఫ్లోలు మరింత పెరిగే అవకాశం ఉంది.

**– పెరుగుతున్న ఇన్ ఫ్లో, అధికారుల అప్రమత్తం**

అదే సమయంలో ఎగువ నుంచి వచ్చే ప్రవాహం భారీగా పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఫలితంగా రానున్మన రోజుల్లో శ్రీశైలానికి మరింత ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా అటు గోదావరి బేసిన్లలో ప్రాజెక్టులకు వరద ప్రవాహం మొదలవడంతో రైతన్నల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎగువ ప్రాంతాలు, స్థానిక పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు జలకళ సంతరించుకుంటున్నాయి. గోదావరి బేసిన్ లోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఇక, కృష్ణాపై ఎగువన ఉన్న ఆల్మట్టి నుంచి బుధవారం 80 వేల క్యూసెక్కులు వదులుతున్నారు. కాగా, నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి 89,520 క్యూసెక్కులను జూరాలకు విడుదల చేస్తున్నారు. ఇక శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రస్తుతం 18,349 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 823.70కు చేరింది. రానున్న నాలుగు రోజుల్లో ఇన్ ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని.. నీటిని దిగువకు విడుదల చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## "రక్తదానం ప్రాణదానంతోద సమానం: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"



తాడేపల్లిగూడెం, జూలై 30 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::ఒకరి ప్రాణాలను కాపాడే గొప్ప దానం రక్తదానమని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ముళ్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తణుకు బ్రాంచి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో పాటు పెద్ద సంఖ్యలో యువత, స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. పలువురు మూడో, నాలుగో, ఐదోసారి కూడా రక్తదానం చేయడం సమాజానికి ఆదర్శమని అన్నారు.గతంలో తాడేపల్లిగూడెంలో బ్లడ్ బ్యాంక్ లేక రక్తం కోసం తణుకు, ఏలూరు, విజయవాడలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగా అన్ని గ్రూపుల రక్తం అందుబాటులో ఉందని తెలిపారు. ఈ శిబిరంలో 82 యూనిట్ల రక్తం సేకరించారని, రక్తదాన కార్యక్రమాల నిర్వహణలో కృషి చేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తలు, యువతను ఎమ్మెల్యే అభినందించారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సునీల్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సీఎంగా చంద్రబాబుది అభివృద్ధి విజన్.

**వైసిపి నేతగా జగన్ ది అబద్ధాల విజన్**

**కూటమి రెండేళ్ల ల్లో నమ్మకం, అభివృద్ధి , సంక్షేమం అమలు**

**వైసీపీ పాలనలో జరిగింది విధ్వంసం, అరాచకం, అబద్ధ ప్రచారాలే.**



అనంత పురం బ్యూరో జూలై 30 నేటి శుభోదయ :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలో ప్రజలకు నమ్మకం, అభివృద్ధి, సంక్షేమాన్ని అందించగా, గత వైసీపీ పాలనలో విధ్వంసం, అరాచకం, అబద్ధ ప్రచారాలే కనిపించాయని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని బొంతలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, మహిళలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి హారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను ఓపికగా విని, సంబంధిత అధికారులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. రెండేళ్లలో రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో దేశంలోనే అత్యధికంగా మిగతా రాష్ట్రాల్లో కంటే 25.3 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని తెలిపారు.2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని శాశ్వత రాజధానిగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కృషితో మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశారని, దీనిపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రైతుల భూముల భద్రతకు ముప్పుగా మారిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో సంతకంతో ఆ చట్టాన్ని రద్దు చేసి, రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విస్తృతంగా పెరిగాయని, ప్రస్తుతం ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా వాటిపై ఉక్కుపాదం మోపుతున్నామని చెప్పారు. రాయలసీమ రైతాంగ అభివృద్ధి కోసం రూ.30 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో పాటు, రైతులకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ పరికరాలు, వ్యవసాయ యంత్రాలు అందిస్తున్నట్లు వివరించారు.పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.2,202.07 కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవతో లక్ష కోట్ల పెట్టుబడులతో పుట్టపర్తిలో



5వ తరం ఫైటర్ జెట్ పరిశ్రమ ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే ఆమడగూరులో రూ.51,300 కోట్లతో దేశంలోనే అతిపెద్ద రిలయన్స్ సోలార్ విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటవుతోందని పేర్కొన్నారు. నియోజవర్గం లో అత్యంత ప్రాధాన్యత గా భావించి 193 చెరువులు, 2 రిజర్వాయర్ల నిర్మాణాన్ని చేపట్టి వచ్చే మూడేళ్లలో అన్ని చెరువులకు కృష్ణా జలాలను అందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నదే నా లక్ష్యం సంకల్పం అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## "యోగాంధ్ర పోటీల విజేతలక అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బొలిశెట్టి"



తాడేపల్లిగూడెం,జూలై 30 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన యోగా పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలను గురువారం స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భ్యాసం ద్వారా ఆరోగ్యవంతులు కావాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే యోగ నేర్చుకోవటంవల్ల భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.యోగ గురు బడుగు చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన చిన్నారులు, యువత, మహిళలు, పురుషులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ట్రెడిషనల్ యోగా, ఆర్టిస్టిక్ సోలో, ఆర్టిస్టిక్ పెయిర్, రిథమిక్, గ్రూప్ ప్రదర్శనలు తదితర విభాగాల్లో ప్రతిభ కనబరిచారని చెప్పారు. ఎనిమిది సంవత్సరాల చిన్నారుల నుంచి 60 సంవత్సరాల వయస్సు గల వారు వరకు పోటీల్లో పాల్గొనడం విశేషమన్నారు.గత పదేళ్లుగా తాను ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్నట్లు చంద్రశేఖర్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, ఎర్రంశెట్టి శ్రీనివాస్, సింగం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య సంకీర్తనలోని గంభీర భావాలను, అధ్యాత్మికతను విద్యార్థులు అలవర్చుకోవాలి

**-టి. టి. డి. అన్నమాచార్యుల ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్**



విజయవాడ, జులై 30 ( అజయ్ నారగాని -నేటి శుభోదయ ) అన్నమాచార్య సంకీర్తనలోని గంభీర భావాలను, ఆధ్యాత్మికతను, విద్యార్థులు అలవర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానాల అన్నమాచార్యుల ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ మేడసాని మోహన్ అన్నారు. గురువారం శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్దార్ధ మహిళా కళాశాల డిగ్రీ, ఇంటర్ తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. మహాభారత పఠనం ద్వారా విద్యార్థులకు స్నేహం విలువ, ధర్మం, అర్థం ,కామమోక్షాల ప్రాసత్యం ఇవన్నీ ధర్మపద్ధంగా అలవర్చుకోవడం పలు అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. మహాభారతంలో స్త్రీ పాత్రలు కేవలం ఇల్లాలుగా మాత్రమే కాకుండా ధర్మం కుటుంబం మరియు సమాజ గతిని మార్చే శక్తివంతమైన నాయకుడిగా మార్గదర్శకులుగా గొప్ప ప్రాధాన్యతను సంతరించుకున్నాయని తెలిపారు. అవమానాలను ఎదుర్కొని పాండవులను నిరంతరం యుద్ధం వైపు ధర్మం వైపు నడిపించిన ప్రతీక ద్రౌపది అని ఆత్మస్థైర్యానికి ధర్మ నిరూపణకు పరాకాష్ట ద్రౌపది అని పేర్కొన్నారు. కష్టాలనువచ్చి తన పిల్లలను ధర్మవర్తనలుగా తీర్చిదిద్దిన బాధ్యతాయుతమైన మాతృమూర్తి అని కర్తవ్యం నిర్వహణకు పరిపాలన దక్షతకు ప్రత్యేక కుంతి అని కుంతిదేవుని కీర్తించారు. పతివ్రత ధర్మానికి ప్రతీకగా అధర్మాన్ని నడిపిస్తూ కుమారుల తప్పిదాలను హెచ్చరించిన ధీరవనిత గాంధారి అని గుర్తు చేశారు. మహాసాధ్వి సీత, సావిత్రి వేదాలలోని మైత్రేయ వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ప్రతి స్త్రీ ముందుకు సాగాలని విద్యార్థులు కుటుంబ వ్యవస్థను చక్కదిద్దే మాతృమూర్తి మాట వినాలని అదే భవితకు పూలబాటని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోతెలుగు సాహితి సదస్సు అధ్యక్షురాలు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. పద్మజ,డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె .సరళ, జూనియర్ కళాశాల తెలుగు విభాగాధిపతి జి. హనుమాయమ్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ .ఐ. మంజుల, కాత్యాయని, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి**



అనంతపురం బ్యూరో జులై 30 నేటి శుభోదయ :నగరంలోని నెం.1 ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఒ యాంటీ కరప్షన్ బోర్డు యోగి హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి.భూమిని పచ్చగా మార్చే ఈ ఉద్యమంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పిలుపునిచ్చారు.

## "పలువురు వైసిపి కార్యకర్తలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన వైసిపి ఇన్చార్జి వడ్డీ రఘురాం నాయుడు'



తాడేపల్లిగూడెం జులై 30 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: తాడేపల్లిగూడెం రూరల్ మండలం పలు గ్రామాలలో అనారోగ్యంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను తాడేపల్లిగూడెం వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురామ నాయుడు పరామర్శించారు. ముందుగా పెద తాడేపల్లి గ్రామానికి చెందిన చిట్టూరి కృష్ణ ప్రసాద్ అకార మరణం చెందిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వీరంపాలెం గ్రామానికి చెందిన పెండం బాబి అండ్ కళ్యాణ్ పోలవరం జిల్లా చింతూరు మండలం సోకులేరు వాగులో పడి ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు అని తెలిసి వారి నివాసానికి వెళ్లి ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి జరగబోయే కార్యక్రమాలకు నిమిత్తం 25,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇటువంటి సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అది తన బాధ్యత అని హామీ ఇచ్చి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్ధించారు. అనంతరం నీలాద్రిపురం గ్రామానికి చెందిన కాకర్లమూడి విజయమ్మ అకాల మరణం చెందారని తెలుసుకొని ఆ కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కుసులూరి రాంబాబు అనారోగ్యం బారిన పడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ముందుకు సాగారు. మీకు అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన చింతలపూడి చంద్రయ్య అనారోగ్యం తో విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిసి 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించి మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవై వైసీపీ రూరల్ అధ్యక్షుడు చిట్టూరి బాపన్న, ముప్పిడి పెద్ద అబ్బులు రెడ్డి, మాజీ సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, మద్దూరి మెహర్ ప్రసాద్, చిన్న గోతియ, మాజీ సర్పంచ్ సంసోను, కండిబోయిన కృపవరం మరియు ఆయా గ్రామాల వైసిపి నాయకులు అభిమానులు వైసిపి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన బల్లా పల్లవి



అనంతపురం జూలై 30 నేటి శుభోదయ:గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డ్‌లో నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమయ్యాయని చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లవి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డ్ లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని చైర్మన్, వైస్ చైర్మన్లు ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తాను 2025 డిసెంబర్ నెలలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మార్కెట్ యార్డు లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని చైర్ పర్సన్ పల్లవి తెలిపారు.

## ఏలూరు నగరంలో వాయుకాలుష్య నియంత్రణకు పక్కాచర్యలు చేపట్టాలి

**- విద్యుత్తు వాహనాలు, సైకిళ్లను వినియోగించేలా చర్యలు చేపడితే కాలుష్య నివారణకు కొంత ఊరట కలుగుతుంది - పెట్రోల్, డీజిల్ అమ్మకాలుపై విస్తృతంగా తనిఖీలు జరపాలి, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకోవాలి- కాలం చెల్లిన వాహనాలను గుర్తించి సీజ్ చేసి, ఆపరేటర్లపై కేసులు నమోదు చెయ్యాలి - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి**



ఏలూరు, నేటి శుభోదయ ::: ఏలూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక అమలుచేసి, లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేటు గౌతమీ సమావేశమందిరంలో కాలుష్య నియంత్రణా మండలి, నగరపాలక సంస్థ, రవాణా, పోలీసు, అటవీ, పరిశ్రమలు, సంబంధిత అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ సి ఏపి) జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రప్రభుత్వం (ఎన్ సి ఏపి) 2024 - 25, 2025 -26 నిధులతో చేపట్టిన పనులు, చేపట్టబోయే పనులుపై సమీక్షించి, మిగిలిన పనులు త్వరగా పూర్తిచెయ్యాలని నగరపాలక సంస్థ, పోలీసు శాఖలు అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు నగరవాసులకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుకుఅనుగుణంగా చర్యలు చేపట్టాలని అన్నారు. చెత్తకుప్పలు లేకుండా నగరాన్ని పరిశుభ్రంగా ఉండేలా, పొడి,తడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మొక్కలునాటి సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. చెత్తను, వ్యర్థపదార్థాలను తగలబెట్టకుండా పక్కాచర్యలు చేపట్టాలని అన్నారు. నగరంతో పాటు రూరల్ ప్రాంతాల్లో గల ప్రైవేటు బంకులను తనిఖీచేసి పెట్రోల్, డిజిల్ నాణ్యతను పరీక్షించాలని, నాణ్యత లోపిస్తే సీజ్ చేసి, పోలీసు కేసులు పెట్టాలని అన్నారు. నగరపాలక సంస్థలో గ్రీన్ వాహనాలు ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా బ్యాటరీ వాహనాలు, తక్కువ దూరంలో సైకిల్ మీద ప్రయాణించేలా ప్రజలకు రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గాలిలో దుమ్ము, ధూళి శాతాన్ని మిషన్ ద్వారా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను గుర్తించి సీజ్ చెయ్యాలని, అటువంటి కేసులు పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలన చేసుకుని, అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలు కండిషన్లో, నడిపే డ్రైవర్లకు తప్పనిసరిగ్గా లైసెన్సులు కలిగి ఉండాలని వారికి క్రమం తప్పకుండా అవగాహన సదస్సులు, వైద్యపరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రాంతీయ కాలుష్య నియంత్రణా మండలి ఇఇ ఏ.శ్రీరామచంద్ర మూర్తి, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భానుప్రతాఫ్, జిల్లా పరిశ్రమలు కేంద్రం జియం ఆర్.వెంకటరావు, జిల్లా రోడ్డు ట్రాన్సుపోర్టు అధికారి యస్.బి. శేఖరు, సిపిసిబి కన్సాల్టెంటు ఏ.కోమలి, రవాణా, పోలీసు, వ్యవసాయ, కాలుష్య నియంత్ర మండలి, పౌరసరఫరాలు, అటవీ, సంబంధిత శాఖలు అధికారులు పాల్గొన్నారు.



## గుడివాడ ఉర్దూ ఘర్ అంజుమన్ నూతన కమిటీ చైర్మన్ గా సయ్యద్ జబీన్

**-ఎమ్మెల్యే రాముని మర్యాదపూర్వకంగా కలిసిన కలిసిన నూతన కమిటీ-రాజకీయాలకు,వర్గాలకు అతీతంగా కార్యక్రమాలు చేయాలి:ఎమ్మెల్యే రాము -అతి చిన్న వయసులో చైర్మన్‌గా బాధ్యతలు - గర్వంగా ఉంది: సయ్యద్ జబీన్ -త్వరలో అంజుమన్ భవనంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం:జబిన్**



గుడివాడ జూలై 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో మైనార్టీ సోదరుల సంక్షేమానికి నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఓల్డ్ బైపాస్ రోడ్డులోని ఉర్దూ ఘర్ అంజుమన్ కమిటీ నూతన చైర్మన్ సయ్యద్ జబీన్ మరియు కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే వెనిగండ్ల రామును ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే రాము అందరినీ కలుపుకొని పోతూ మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో వర్గాలు, రాజకీయాలకు ప్రాధాన్యత ఇవ్వొద్దని, మైనార్టీ సోదరులకు మేలు జరిగే కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రాము చెప్పారు.ఈ సందర్భంగా అంజుమన్ కమిటీ చైర్మన్ సయ్యద్ జబీన్ మరియు మైనార్టీ పెద్దలు తమ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే రాముకు గౌరవ సత్కారం చేశారు.అల్లా దైవం ఆశీస్సులు, ఎమ్మెల్యే రాము సహకారంతో అంజుమన్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని చైర్మన్ సయ్యద్ జబీన్ పేర్కొన్నారు. అంజుమన్ కమిటీ చరిత్రలోనే అతి చిన్న వయసులో తనను చైర్మన్‌గా నియమించినందుకు గర్వంగా ఉందని ఆయన చెప్పారు. ఎమ్మెల్యే రాము ఆకాంక్షలకు అనుగుణంగా మైనార్టీ సంఘీయుల అభివృద్ధికి తమ కమిటీ శక్తివంచన లేకుండా పనిచేస్తుందని సయ్యద్ జబీన్ స్పష్టం చేశారు. త్వరలో అంజుమన్ భవన ప్రాంగణంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని మైనార్టీ పెద్దలు తెలిపారు.ముందుగా ప్రజలందరి హితం కోరుతూ మత గురువులు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు.ఎమ్మెల్యే రాముని కలిసిన వారిలో ఉర్దూ ఘర్ అంజుమన్ సభ్యులు మీరా షరీఫ్, అబ్దుల్ లతీఫ్, అలీ, కుదూస్, నూరుద్దీన్, ఇర్ఫాన్, మహబూబ్ సుభాని, షేక్ రఫీ, అబ్దుల్ గని, మైనార్టీ పెద్దలు సయ్యద్ గఫ్ఫార్, సయ్యద్ మోబిన్, బజని, యాసిన్, అస్మా , సుబ్బారావు, మత పెద్దలు హఫీజ్ మొహమ్మద్ సత్తార్ సయ్యద్ చాన రజా, షానవాజ్ రజ్వీ, తదితర నేతలు ఉన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా తాగుజాగ్రత్తలు తీసుకోవాలి

**-డాక్టర్ గోర్జి దివ్య**



గుడివాడ, జులై 30( అజయ్ నారగాని - నేటి శుభోదయ) మారుతున్న కాలానికి అనుగుణంగా గర్భిణీ బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డా. గోర్జి రమ సత్య దివ్య పేర్కొన్నారు.గురువారం స్థానిక నాగవరప్పాడు అప్పర్ ప్రైమరి పాఠశాలలో నిర్వహించిన గర్భిణీ స్రీల, బాలింతలకు పోషకహారం పై రోటరీ క్లబ్ నిర్వహించిన అవగాహన సదస్సులోయి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార అవగాహన సదస్సులో దివ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆహార నియమాలను పాటిస్తూ తల్లికి, శిశువుకు అవసరమైన విటమిన్లతో కూడిన మందులు వాడుకుంటూ, పోషక విలువలో ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ప్రోటీన్, కార్బోహైడ్రేట్, విటమిన్లు, ఖనిజాలు, జీర్ణ క్రియకు సహాయపడే పీచు పదార్థాలు అనగా కూరగాయలు, పండ్లు, తృణదాన్యాలను తప్పనిసరిగా వాడాలి అన్నారు. అవగాహనలో పాల్గొన్న గర్భిణీ బాలింతలకు పప్పు ఉండలు, పాలు, గుడ్లు, రసుకులతో కూడిన కిట్లను పంచారు. రోటరీ అధ్యక్షులు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గండు నరేష్, కోశాధికారి కొల్లి శ్రీనివాసరావు, రొటేరియన్లు డా. గోర్జి పృధ్వి, అడుసుమిల్లి సుబ్రమణ్యం, ఏ జే ప్రసాద్, బాలవికాస అభివృద్ధి ప్రాజెక్టు ఇన్చార్జి అధికారి ఏ. జయంతి అంగన్వాడీ ఉపాధ్యాయినులు వాణిశ్రీ, వి దివ్య, ఎస్ సక్కుబాయి, ఎస్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

## మచ్చా దత్త రెడ్డి సూపర్ సెంచరీ 108 పరుగులు 7 ఫోర్లు 7 సిక్సర్లతో

**- కడప జిల్లా జట్టుపై అద్భుత బ్యాటింగ్**

**- సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నమెంట్**



అనంతపురం, నేటి శుభోదయ ::: అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి మరోసారి అద్భుత సెంచరీ సాధించారు సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో కడప జిల్లా జట్టుపై 108 పరుగులు ఏడు ఫోర్లు 7 సిక్సర్ల సాయంతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న సీనియర్ అంతర్ జిల్లాల సౌత్ జోన్ క్రికెట్ పోటీలుఅనంతపురం ఆర్డిటి మైదానం నందు ప్రారంభమయ్యాయి. సీనియర్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. అనంతపురం కడప జట్ల మధ్య కోటి ప్రారంభమైంది టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కడప జిల్లా జట్టు 34 4 పరుగులు సాధించింది రెండో రోజు ఆటలో అనంతపురం జిల్లా జట్టు 321 పరుగులు సాధించింది అందులో అనంతపురం జిల్లా బ్యాట్స్మెన్ మచ్చ దత్తారెడ్డి 108 పరుగులు రోహిత్ రోషన్ 39 పరుగులు వీరారెడ్డి 46 పరుగులు రాజకుల్లాయప్ప 39 పరుగులు సాధించారు 321 పరుగులకు అనంతపురం జిల్లా జట్టు ఆల్ అవుట్ అయింది కడప బౌలర్లు చెన్నారెడ్డి రెండు వికెట్లు వరుణ్తేజ రెడ్డి 2 వికెట్లు విజయ్ భార్గవ్ రెండు వికెట్లు షరీఫ్ 2 వికెట్లు తీసుకున్నారు తర్వాత బ్యాటింగ్ చేసిన కడప జట్టు రెండు వికెట్లు కోల్పోయి 60 పరుగులు సాధించింది రేపు మూడవరోజు పోటీ జరుగుతుంది.



## గరిష్ట చిల్లర ధర కంటే ఎక్కువకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

**యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా హెచ్చరిక**



యాడికి జూలై 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని ఎరువుల వ్యాపారులకు గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే ఎక్కువకు యూరియా, డిఏపి అమ్మకాలు చేపడితే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు తప్పనిసరిగా రశీదులు అందజేయాలని, నిల్వల పుస్తకాలను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. ఎరువుల విక్రయాల్లో ఎలాంటి ఇతర ఉత్పత్తులు జోడించకుండా, రైతులు కోరిన వాటిని మాత్రమే ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎరువుల వ్యాపారులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వ సంక్షేమ

**--అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంనందిగామలో రూ.36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ -- 'తల్లికి వందనం' పథకం అమలుపై విద్యార్థులతో ఆరా**



సత్తెనపల్లి, నేటి శుభోదయ, జూలై 30, పల్నాడు జిల్లా:సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామంలో నిర్వహించిన "2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నందిగామ గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రారంభించారు. అనంతరం అక్కడి ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.తర్వాత విద్యార్థులు, విద్యార్థినీలతో మాట్లాడిన ఎమ్మెల్యే 'తల్లికి వందనం' పథకం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు అందుతున్న ప్రయోజనాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గర్వంగా ప్రజలకు వివరించగలుగుతున్నామని, కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు.



# ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ కర్తవ్యం..! కోలగుట్లలో కదంతొక్కిన అభిమానం..!

ఇంటింటికీ ప్రచారంలో బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం..!



దుర్గి : ఆర్ సి ఇన్చార్జి జూలై 30;నేటి శుభోదయ :అన్నివర్గాల ప్రజల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. గురువారం దుర్గి మండల పరిధిలో కోలగుట్ల, కంచరగుంట, ముటుకూరు, నెహ్రూనగర్ తండా గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం.., ప్రతి ఇంటికి జూలకంటి ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ చీ=, పార్టీ సీనియర్ నాయకులు తక్కెలపాటి రామకోటయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వంలో సాధించిన ప్రగతి కర పత్రాలను ప్రజలకు అందజేశారు స్థానికంగా ఏ సమస్యఉన్న నేతల దృష్టికి తీసుకొస్తే., దానిని తక్షణమే పరిష్కరించి, ఇబ్బందులు తొలిగేలా చర్యలు తీసుకుంటనని హామీ ఇచ్చారు. అనంతరం కంచరగుంట గ్రామంలో రూ. 36 లక్షల నిధులతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించి, అక్కడున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్య సిబ్బందితో ముఖాముఖి నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి శంకర్,దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ లింగా బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు జానకిరామయ్య, పార్టీ సీనియర్ నాయకులు లింగ రమేష్, గరిణే రమేష్, తక్కెలపాటి హనుమంతరావు, సింగు నాగేశ్వరరావు, భీమనబోయిన నాగేశ్వరరావు, పొన్నూరు ఆదం,దేవబిక్షం, కృష్ణ, కోటేశ్వరరావు, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు

# చంద్రబాబు వస్తే నిధులు పారతాయి... నీళ్లు మాత్రం పారవు.

**అనంతపురం రైతులకు నీళ్లు ఇచ్చాకే కుప్పంకు నీళ్లు తీసుకెళ్లాలి.లైనింగ్‌తో లక్ష ఎకరాల్లో భూగర్భ జలాలు దెబ్బతిన్నాయి.రాజశేఖర్‌రెడ్డి 40 టీఎంసీల ప్రాజెక్టును జగన్ 83 టీఎంసీలకు విస్తరించారు.**

**83 టీఎంసీల ప్రాజెక్టును చంద్రబాబు మళ్లీ 40 టీఎంసీలకు కుదించారు..పిల్లకాలువలు నిర్మించే వరకు ఉద్యమం ఆగదు..రైతుల ఆశయాలను తుంగలో తొక్కుతున్న ప్రభుత్వం.టీడీపీ ఎమ్మెల్యేలకు డబ్బులు వచ్చాయి... రైతులకు ఎండిపోయిన బోర్లే మిగిలాయి.జిల్లా వ్యాప్తంగా చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెలకు భారీగా తరలివచ్చిన రైతులు.పాదయాత్ర గ్రాండ్ సక్సెస్‌రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి**



అనంత పురం బ్యూరో జూలై 30 నేటి శుభోదయ :రాయలసీమ సాగు, తాగునీటి హక్కుల కోసం రైతాంగం మరోసారి కదం తొక్కింది. మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు వైసిపి సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల నుంచి హంద్రీ--నీవా కాలువ వరకు నిర్వహించిన పాదయాత్రకు జిల్లా నలుమూలల నుంచి రైతులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. సాగునీరు, తాగునీటి హక్కుల కోసం అడుగులో అడుగులేశారు. శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, మాజీ మంత్రి శైలజనాథ్ జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కదిరి ఇన్‌చార్జ్ మక్బూల్, హిందూపురం ఇన్‌చార్జ్ దీపిక, మడకశిర ఇన్‌చార్జ్ ఈరలక్కప్ప తదితరులు పాల్గొన్నారు. సభలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అధికార పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.హంద్రీ--నీవా ప్రాజెక్టును దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదు టీఎంసీల తాగునీటి పథకం నుంచి 40 టీఎంసీల సాగునీటి ప్రాజెక్టుగా తీర్చిదిద్దారని, అనంతరం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దానిని 83 టీఎంసీల సామర్థ్యానికి విస్తరించేలా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ దానిని 40 టీఎంసీలకే పరిమితం చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు.చంద్రబాబు పాలనలో నిధులు మాత్రం పారుతున్నాయని, రైతుల పొలాలకు నీళ్లు మాత్రం చేరడం లేదని ప్రకాష్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. హంద్రీ--నీవా కాలువకు కాంక్రీట్ లైనింగ్ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, కానీ రైతులకు ప్రయోజనం శూన్యమని విమర్శించారు.లైనింగ్‌తో లక్ష ఎకరాలపై ప్రభావంహంద్రీ--నీవా కాలువకు రూ.3,800 కోట్లతో లైనింగ్ వేయడం వల్ల దాదాపు లక్ష ఎకరాల్లో భూగర్భ జలాలు తగ్గిపోయాయని, వేలాది బోర్లు ఎండిపోయాయని అన్నారు. డిస్ట్రిబ్యూటరీలు నిర్మించకుండా ప్రధాన కాలువకు లైనింగ్ వేయడం దేశంలో ఎక్కడా ఉండదని ఎద్దేవా చేశారు.టీడీపీకి డబ్బులు... రైతులకు ఎండిన బోర్లు దాదాపు రూ.4 వేల కోట్లతో లైనింగ్ వేసి కుప్పంకు నీళ్లు తీసుకెళ్లారని, టీడీపీ ఎమ్మెల్యేలకు, కాంట్రాక్టర్లకు లాభాలు చేకూరాయని, రైతులకు మాత్రం ఎండిపోయిన బోర్లు మాత్రమే మిగిలాయని మండిపడ్డారు. రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలంటే పిల్లకాలువలు నిర్మించాల్సిందేనని స్పష్టం చేశారు.అనంతపురం తర్వాతే కుప్పంకు నీరుఅనంతపురం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించిన తర్వాతే కుప్పంకు నీళ్లు తరలించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు.పాత పనులకే భారీ అంచనాలు2014--19 మధ్య హంద్రీ--నీవా మిగులు పనుల అంచనాలను అనవసరంగా పెంచి వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు. బీటీపీ, అప్పర్ పెన్నార్, 36వ ప్యాకేజీ పనుల్లో అసలు విలువ కంటే అనేక రెట్లు అంచనాలు పెంచి ఖర్చు చేశారని విమర్శించారు. మడకశిర బ్రాంచ్ కాలువ పనులకు రూ.770 కోట్లతో టెండర్లు పిలవడంపై ప్రశ్నించిన ఆయన, దాదాపు రూ.350 కోట్ల లాభం కోసం ప్రణాళికలు ం ా ఎ ా ం ది ం చా ం ని ఆరోపించారు.తురకాలపట్నం మీదుగా పేరూరు డ్యాంకుకు నీళ్లు అందించే అవకాశాన్ని కూడా దెబ్బతీశారని అన్నారు.రాయలసీమకు నీళ్లు కావాలి తెలంగాణలో పాలమూరు--రంగారెడ్డి, దిండి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలు వేగంగా పూర్తవుతున్నాయని, కానీ రాయలసీమకు రావాల్సిన హంద్రీ--నీవా విస్తరణను అడ్డుకున్నారని ప్రకాష్ రెడ్డి విమర్శించారు. శ్రీశైలం నుంచి హంద్రీ--నీవాకు వచ్చే నీటి అవకాశాలను కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.పోరాటం కొనసాగుతోంది.రైతుల హక్కుల కోసం మాట్లాడుతున్న నాయకుల గొంతులను నొక్కుతున్నారని కూటమి ప్రభుత్వంపై ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. హంద్రీ--నీవా కింద పిల్లకాలువలు నిర్మించే వరకు ఉద్యమం ఆగదని ప్రకటించారు. రైతుల కోసం ఎందాకైనా పోరాటాలు సాగిస్తామన్నారు. రైతులంతా ఐక్యంగా పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వైసిపి పార్టీ అభిమానులు భారీ సంఖ్యలోపాల్గొన్నారు.



# గంజాయి పట్టివేత



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో పక్కా సమాచారంతో మధ్యాహ్నం మూడు గంటలకి చింతూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా రాజస్థాన్ కి చెందిన ఇద్దరు వ్యక్తుల నుండి 6 కేజీల పట్టుకున్నారు.గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు ఆధార్ కార్డు జిరాక్స్ లు కాపీలు సీజ్ చేశారు.రాజస్థాన్ కి చెందిన రాహుల్ సైన్, జై సింగల్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు . ఈ తనిఖీల్లో చింతూరు ఎస్సై ఎం సంతోష్ కుమార్ మోతుగూడెం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్,అన్వేష్, విఆర్ఓ, వీఆర్ఏ, చింతూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి విలువ సుమారు మూడు లక్షల ఉంటుందని ఎస్సై తెలిపారు.

# గుడివాడలో ఘనంగా 'చెన్నై లవ్ స్టోరీ' సక్సెస్ వేడుకలు

**-కథానాయకుడు కిరణ్ అబ్బవరంకు ఆత్మీయ స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాము**

**-జి3 థియేటర్లో సందడి చేసిన హీరో కిరణ్ అబ్బవరం...చిత్ర యూనిట్**

**-ఐ లవ్ గుడివాడ సెల్ఫీ పాయింట్ వద్ద... ఎమ్మెల్యే రాముతో కలిసి సందడి చేసిన కిరణ్ అబ్బవరం**

**-ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి విజయోత్సవ కేక్ కట్ చేసిన....హీరో అబ్బవరం**

**-గుడివాడకు తొలిసారి వచ్చాను, ఇక్కడ ప్రజల ఆప్యాయత చూసి పులకించా: కిరణ్ అబ్బవరం**

**-అభిమానులు సొంత అన్నయ్యలా చూసుకోవడం గర్వంగా ఉంది: కిరణ్**

**-గుడివాడ గడ్డ ఏఎన్ఆర్, ఎన్టీఆర్ లాంటి మహనీయులది: ఎమ్మెల్యే రాము**

**-విజయోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిత్ర యూనిట్ కు అభినందనలు:ఎమ్మెల్యే రాము**

**-మంచి చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ప్రోత్సహిస్తారు:ఎమ్మెల్యే రాము**

**-కళలకు నిలయమైన గుడివాడ ప్రజలు... చిత్ర రంగాన్ని ఎప్పుడూ ఆదరిస్తారు: ఎమ్మెల్యే రాము**





గుడివాడ జూలై 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) సినీ, రాజకీయ రంగాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన గుడివాడ రావడం తనకు సంతోషంగా ఉందని ప్రముఖ హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. తనకు సన్నిహితుడైన ఎమ్మెల్యే రాముతో కలిసి తన సోదర సమానుడైన వంశీ నందిపాటి థియేటర్లో విజయోత్సవ వేడుకల్లో పాల్గొనడం మరింత ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు.గుడివాడలో 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర యూనిట్ గురువారం సందడి చేసింది. చిత్రం ప్రదర్శితమవుతున్న జీ3 సింధూర థియేటర్ కు హీరో కిరణ్ అబ్బవరం ఇతర చిత్ర బృందం చేరుకోగానే అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. థియేటర్ యజమాన్యం తీన్మార్ డప్పులతో వారికి ఘన స్వాగతం పలికింది. ఎమ్మెల్యే రాము ఈ చిత్ర హీరో కిరణ్ అబ్బవరాన్ని ఆత్మీయ ఆలింగణం చేసుకుంటూ స్వాగతించారు.అనంతరం థియేటర్ స్క్రీన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపైకి చేరుకున్న హీరో కిరణ్ అబ్బవరం, కథానాయిక గౌరీ ప్రియ, దర్శకుడు రవి అబ్బూరి ప్రేక్షకులకు,అభివాదాలు చేయగా, అభిమానులు గజమాలలతో హీరో, హీరోయిన్లను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులతో కలిసి కిరణ్ అబ్బవరం చిత్ర విజయోత్సవ కేక్ కట్ చేశారు.పర్యటనలో భాగంగా ఏజీకే స్కూల్ వద్ద గల ఐ లవ్ గుడివాడ సెల్ఫీ పాయింట్ వద్ద ఎమ్మెల్యే రాముతో కలిసి కిరణ్ అబ్బవరం ఫోటోలు దిగుతూ సందడి చేశారు.విజయోత్సవ వేడుకల్లో భాగంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ మంచి చిత్రంతో వచ్చిన తమను ఆశీర్వదించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గుడివాడ ఎమ్మెల్యే రాము తనకు సన్నిహితుడన్నారు, సోదర సమానుడైన వంశీ నందిపాటి థియేటర్లో సందడి వాతావరణం లో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.రాయలసీమలో పుట్టిన తాను గుడివాడ గురించి సినీ, రాజకీయ పరంగా అనేకసార్లు విన్నానని, అలాంటి ప్రాముఖ్యత కలిగిన గుడివాడకు తొలిసారి రావడం ఆనందంగా ఉందని చెప్పారు. ఆప్యాయంగా స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇంతమంది అభిమానులు తనను సొంత అన్నయ్యగా చూపిస్తున్న ప్రేమ చూస్తుంటే చెప్పలేని ఆనందంగా ఉందని అన్నారు. తాను హిట్ కొట్టినప్పుడు సొంత అన్నయ్య విజయం సాధించినట్లు అభిమానులు చూపిస్తున్న ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేనని పేర్కొన్నారు. కొత్త రకమైన కథలతో వస్తే తప్పకుండా సక్సెస్ అవుతారని ప్రేక్షకులు మరోసారి నిరూపించారని తెలిపారు. మరిన్ని విజయాలతో తప్పకుండా మళ్లీ మళ్లీ గుడివాడ వస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.కథానాయిక గౌరీ ప్రియ మాట్లాడుతూ గుడివాడలో ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతున్న వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తాను చేసిన పాత్రను ఆదరించిన ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తెలుగు చిత్ర సీమకు రెండు కళ్ల లాంటి ఏఎన్ఆర్, ఎన్టీఆర్ తో పాటు ఎందరో మహనీయులు పుట్టిన గుడివాడ గడ్డపై 'చెన్నై లవ్ స్టోరీ' సక్సెస్ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషకరం అన్నారు. కిరణ్ అబ్బవరంతో తనకు చిరకాలం నుండి పరిచయం ఉందని, తెలిపారు.యువ హీరోలను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, కిరణ్ మరిన్ని విజయాలతో గుడివాడ రావాలని ఆకాంక్షించారు. తెలుగు చిత్రశ్రమను గుడివాడ ఎప్పుడు ప్రోత్సహిస్తూనే ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కిరణ్ చిరకాలం విజయవంతంగా కొనసాగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు.విజయోత్సవ వేడుకల్లో చిత్ర దర్శకుడు రవి అబ్బూరి, థియేటర్ యజమాని నందిపాటి పద్మారెడ్డి, గుడివాడ జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజా, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావుతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



# గోదావరి వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి. ఐ టీ డి ఎ పి ఓ

చింతూరు, నేటి శుభోదయ ::: గోదావరి వరదలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐటిడిఏపిఓ శుభం నొక్వాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదితో పాటు దాని ఉపనదులలో భారీగా వరద నీరు ప్రవహిస్తోందన్నారు . దీనివల్ల గోదావరి నదిలో నీటి మట్టం నిరంతరం పెరిగే అవకాశం ఉంది. తాజా వరద అంచనాల ప్రకారం, భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం రేపు (31 జూలై) ఉదయం మొదటి హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని,అనంతరం (1 ఆగస్టు) రెండవ హెచ్చరిక స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేయబడిందన్నారు . ఈ నేపథ్యంలో గోదావరి, శబరి నదుల పరివాహక ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.గోదావరి, శబరి నదుల ఒడ్డున ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . వరదల సమయంలో అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దు. వరద నీటితో మునిగిపోయిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, వాగులు ఇతర జలమార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు .జిల్లా పరిపాలన, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని . అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులకు పూర్తిగా సహకరించాలని తెలిపారు .ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లయితే వెంటనే సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్ లేదా సంబంధిత మండల తహసీల్దార్ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలన్నారు .

కంట్రోల్ రూమ్ సంప్రదింపు నంబర్లు

1. సబ్ కలెక్టర్ కంట్రోల్ రూమ్
9490026397
8121729228
2. కూనవరం కంట్రోల్ రూమ్
9652814712
3. వి.ఆర్. పురం కంట్రోల్ రూమ్
78939 46774
4. చింతూరు కంట్రోల్ రూమ్
9492527695
5. ఏటపాక కంట్రోల్ రూమ్
8332085268 ఫోన్ చేయాలనీ




ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, పుకార్లను నమ్మవద్దని, అధికారికంగా జిల్లా పరిపాలన విడుదల చేసే సమాచారాన్ని మాత్రమే విశ్వసించి, అధికారులు జారీ చేసే సూచనలు, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని పి ఓ విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి అంబటి రాంబాబు గారి ఇంటిపై, ఆఫీస్ పైన జరిగిన దాడిని తీవ్రంగా ఖండించి, దాడికి ప్రోత్సహించిన గుంటూరు ఎంపీ, ఎమ్మెల్యే, ఆమె భర్తను తక్షణమే అరెస్ట్ చేయాలి

**పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు**



మాచర్ల ఆర్సి ఇన్చార్జి జూలై 30 ;నేటి శుభోదయ:మాజీ మంత్రి అంబటి రాంబాబు గారి నివాసంపై ఇటీవల జరిగిన దాడి, రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు నిదర్శనం అన్నారు, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థ పై దాడి చేయడం నేరమని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారు స్పష్టం చేశారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని ఆరోపించారు, వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు లక్ష్యంగా పెట్టుకుని దాడులు చేస్తున్నారు. అంబటి రాంబాబు వంటి ప్రజాదరణ కలిగిన నాయకుడి ఇంటిపై దాడి చేయడం వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యం, పోలీస్ వ్యవస్థ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది, ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే ప్రజల్లో మరింత ఆగ్రహం వస్తుందని హెచ్చరించారు..

# ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్, కొత్త ర్యాంప్ ఏర్పాటు: ఈఓ సీనా నాయక్



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి విచ్చేసే భక్తులకు పూజా కార్యక్రమాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సరికొత్త ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, ఈఓ సీనా నాయక్ తెలిపారు. గురువారం ఆయన ఆలయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో పూజా మండపాలకు చేరుకోవడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈఓ గమనించారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇకపై పూజలలో పాల్గొనే భక్తులు ప్రధాన ఆలయం గుండా వెళ్లాల్సిన అవసరం లేకుండా, లక్ష్మీ గణపతి ఆలయం నుండి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం మీదుగా నేరుగా పూజా కార్యక్రమాలకు వెళ్లేలా ప్రత్యేక మార్గాన్ని కేటాయించారు. భక్తుల రాకపోకలు సులువుగా ఉండేందుకు వీలుగా కొత్త ర్యాంప్ నిర్మాణానికి, బయటకు వెళ్లే మార్గాన్ని మరింత వెడల్పు చేయాలని ఈఓ అధికారులను ఆదేశించారు. ఈ నూతన ఏర్పాట్ల వల్ల అన్ని రకాల పూజలు, అర్చనలలో పాల్గొనే భక్తులు లక్ష్మీ గణపతి ఆలయం నుంచే నేరుగా పూజా వేదికలకు చేరుకోవచ్చు.ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఈఓ సీనా నాయక్‌తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ, ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆషాఢ సారె భక్తులతో కిటకిటలాడుతున్న ఇంద్రకీలాద్రి



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మ వారిని ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, గాజులు, చీర,సారెలతో ఇంద్ర కీలాద్రి పై ఆషాఢ సారె 17వ రోజు గురువారం శ్రీ కనకదుర్గమ్మ వారి సన్నిధిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళా భక్తులతో కిటకిటలాడింది.సాయంత్రం 5 గంటల వరకు 39 సారె బృందాలు రాగా 16976 మంది భక్తులు సారె ను సమర్పించారు.సారె బృందాలకు ఉచిత దర్శనం తో పాటు, వేదాశీర్వచనం అందజేసి, అమ్మవారి లడ్డు ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయానికి విరాళం అందజేత



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయ అభివృద్ధి విభాగానికి, ఉచిత ప్రసాదం నిమిత్తం గురువారం భీమవరం కు చెందిన వెంకట దుర్గా శిరీష రూ.2,25,000/- విరాళాన్ని ఆలయఅధికారులకు ఆలయ అర్చక స్వాముల సమక్షంలో అందజేసారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించారు.అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## ప్రజారోగ్యం సిబ్బందికి ప్రత్యేక సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య కార్మికుల సామర్థ్యాన్ని పెంపొందించడం, నైపుణ్యాలను మెరుగుపరచడం, సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో, నాలెడ్జ్ పార్ట్నర్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సహకారంతో ప్రత్యేక సామర్థ్య వృద్ధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గల హోటల్ పార్క్ ఎన్ లో శానిటేరీ సెక్రెటరీస్ కి, ఆశా ఫంక్షన్ హాల్, పటమట, కృష్ణ డిస్ట్రిక్ట్ రైస్ అండ్ ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్, గాంధీనగర్ లో పారిశుధ్య కార్మికులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఇంచార్జ్) డాక్టర్ ఎన్. గోపాల నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. అన్నపూర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. గోపాల నాయక్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతను పరిరక్షించడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో వారు ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. విధుల నిర్వహణలో వ్యక్తిగత రక్షణ పరికరాలు తప్పనిసరిగా వినియోగించాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. వర్షాకాలంలో దోమల ద్వారా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. పారిశుద్ధ్య కార్మికుల సామర్థ్యాన్ని పెంపొందించడం, ఆధునిక పారిశుద్ధ్య విధానాలపై అవగాహన కల్పించడం, సురక్షితమైన పనివాతావరణాన్ని కల్పించడం ద్వారా నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ా××ూా+ రిసోర్స్ పర్సన్లు ఎన్. వెంకటేశ్వర్లు, గోపి, ఏకాంత్ నాయక్ ఘన వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల వర్గీకరణ, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రతా చర్యలు, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమ పథకాలపై సమగ్ర శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు, విజయవాడ నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సఫాయి అప్నావో- బీమారీ భగావో
## కార్యక్రమం లో భాగంగా కాలువలో పూడికల తొలగింపు




విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేసి ప్రజారోగ్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం, స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) 2.0 ఆధ్వర్యంలో చేపట్టిన "సఫాయి అప్నావో -- బీమారీ భగావో " ప్రత్యేక కార్యక్రమం ద్వారా స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం కల్పించామని విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీస్ డాక్టర్ గోపాల నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం హెచ్ బి కాలనీ, భవానిపురం ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో కాలువల పూడికల తొలగింపు పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్ మాట్లాడుతూ పది రోజులుగా సఫాయి అప్నావో -- బీమారీ భగావో కార్యక్రమాన్ని జోనల్ కమిషనర్ల సమన్వయంతో నగరంలోని అన్ని వార్డు పారిశుద్ధ్య, శానిటరీ ఇన్స్పెక్టర్లు,కార్యదర్శులు, బయాలజిస్టు, ప్రత్యేక అధికారులు, కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా చేశారని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించడం, చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా శుభ్రపరచడం, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో డ్రైన్లను శుభ్రపరచడం, దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్ చేపట్టడం, ప్రజల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇంటింటికీ వెళ్లి చెత్త వేరు చేసే విధానంపై ప్రచారం చేయడం, పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిబిరాలు, భద్రతా పరికరాల వినియోగంపై శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామని అన్నారు.మురికివాడలు, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, సామాజిక మరుగుదొడ్ల పరిశుభ్రత, నిర్వహణను నిరంతరం పర్యవేక్షించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు.

## కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచండి
## వియంసి ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు




విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణలంక, రాణి గారి తోట ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిన్లలో నిల్వ ఉన్న చెత్తను సకాలంలో తరలించడంతో పాటు, బిన్ల లోపల, బయట పూర్తిగా శుభ్రం చేసి దుర్వాసన, ఈగలు, దోమలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.కంపాక్టర్ బిన్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడా పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నగర పరిశుభ్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా పారిశుద్ధ్య సిబ్బంది, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం రాణిగారితోటలోని అన్న క్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యాంటీన్‌లో ఆహార తయారీ, నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంటగది నిర్వహణ, భోజనం వడ్డించే విధానాన్ని పరిశీలించి లబ్ధిదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అన్ని వేళలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం డబ్బుల కోసం దంపతుల గొడవ..

### భర్త గొంతు కోసుకున్న ఘటన.రాజుపాలెం మండలం గణపవరంలో కలకలం..

### ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు



రాజుపాలెం, నేటి శుభోదయ జూలై 30, పల్నాడు జిల్లా :పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో 'తల్లికి వందనం' పథకం డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ విషాదానికి దారితీసింది. భార్య నాగలక్ష్మిని పథకం ద్వారా వచ్చిన డబ్బులు ఇవ్వాలని భర్త సాంబయ్య కోరగా, ఆమె నిరాకరించినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన సాంబయ్య బ్లేడ్‌తో తన గొంతు కోసుకున్నాడు. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించగా, అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకోగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## మండల న్యాయ సేవాది కార సంఘం ఆధ్వర్యంలో
## ప్రపంచ మానవ అక్రమ రవాణా
## నిరోధక దినోత్సవంలిపై అవగాహన సదస్సు



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-లిప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాది కార సంఘం, విజయవాడ వారి ఆధ్వర్యంలో పాయకపురం లోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్యానెల్ న్యాయవాది పగిడిపల్లి రాము మాట్లాడుతూ లిమహిళలు, చిన్నారుల అక్రమ రవాణాను సమూలంగా అరికట్టాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరిలో అవగాహన, అప్రమత్తత ఉండాలని,ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం నిర్వహణ వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రజల్లో అవగాహన పెంపొందించడమేనని తెలిపారు. మహిళలు, పిల్లల అక్రమ రవాణాపై సమాజంలో చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో . విద్యార్థుల్లో అవగాహన పెంపొందితే వారు తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజాన్ని కూడా రక్షించగలరని . యువతలో బాధ్యతాయుతమైన ఆలోచన పెంపొందించాల్సిన అవసరం ఉందని రాము తెలిపారు.ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలను ఉపయోగించి యువతను మోసగించే ఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఉద్యోగాలు, విద్య, మంచి అవకాశాల పేరుతో మోసగాళ్లు వల వేస్తున్నందున యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ మానవ అక్రమ రవాణా, లైంగిక దోపిడీ, వెట్టిచాకిరి, బాలల అక్రమ రవాణా, బలవంతపు భిక్షాటన, బలవంతపు వివాహాలు, అవయవాల అక్రమ విక్రయాలు వంటి దారుణాలు ఇప్పటికీ కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. వీటిపై సమాజమంతా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అవగాహన లోపం కారణంగానే మహిళలు, చిన్నారులు మోసపోతున్నారని రాము తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేయడం, సామాజిక మాధ్యమాల ద్వారా మోసాలకు పాల్పడడం వంటి ఘటనల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చిన్నారులు, మహిళలు, అనాథలు, చదువు మధ్యలో మానేసిన పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారు మానవ అక్రమ రవాణాకు ఎక్కువగా బలవుతున్నారని తెలిపారు. సందేహాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, మానవ అక్రమ రవాణా, బాలల రక్షణ, లైంగిక నేరాల నియంత్రణకు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంతో పాటు ఇతర చట్టాల్లో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. చిన్నారులకు సంబంధించిన అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సూపరింటెండెంట్ సుజాత, పేరా లీగల్ వాలంటీర్ పడమటి రామకృష్ణ, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## యాడికి సంత మార్కెట్ వీధిలో రోడ్డు ఆక్రమణల తొలగింపు

### ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాలతో చర్యలు



యాడికి జూలై 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రమైన యాడికిలోని సంత మార్కెట్ వీధిలో గురువారం ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈనెల 25వ తేదీన స్థానిక శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఈ ప్రాంతంలో పర్యటించి, గత కొన్నేళ్లుగా తీవ్ర అధ్వానంగా ఉన్న రహదారిని పరిశీలించారు. రహదారి విస్తరణ, అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని ఆయన ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చర్చి సర్కిల్ నుండి సంత మార్కెట్ వరకు వెళ్లే మార్గంలో




అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగిస్తున్నారు. పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఎల్లమనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, పంచాయతీ కార్యనిర్వహణాధికారి గీత, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం యాడికి సీఐ శ్రీనివాసులు, ఎస్సై గోపాల్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## 64, 61వ డివిజన్‌ల లబ్ధిదారులకు 5.70 లక్షల
## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-అజిత్ సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం 64, 61వ డివిజన్‌లకు చెందిన పలువురు లబ్ధిదారులకు 5.70 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అందజేశారు.వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. లబ్ధిదారులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ మానవతా దృక్పథానికి నిదర్శనమని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్ష లేకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో తమ కార్యాలయం అందుబాటులో ఉంటుందని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని ఉమా సూచించారు. రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు.

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి మరింత వేగం తీసుకువస్తామని బొండా ఉమా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, 64వ డివిజన్ అధ్యక్షులు కాకొల్లు రవికుమార్, 61వ డివిజన్ అధ్యక్షులు ఆకుల సూరి ప్రకాష్, దాసరి ఉదయశ్రీ, గాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## 61వ వార్డు ఇంటింటా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న..

### - జనసేన నేత దుంగ దేవన్ రాజు



( నేటి శుభోదయ జులై : 31 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గ జీవీఎంసీ 61వ వార్డు లో నెలవారీ ఇంటింటా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ , శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం (జింక్) ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ 61వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు మరియు సచివాలయం సిబ్బంది చేతుల మీదగా అర్హులకు పెన్షన్లు అందజేశారు, పెన్షన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారు, దేవన్ రాజు మాట్లాడుతూ.. పెన్షన్ వృధా చేయకుండా అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు, ఉత్తరాంధ్ర మణిహారం అల్లూరి సీతారామరాజు రాజు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ భోగాపురం ఆగష్టు ఒకటో తారీఖున భారత్ ప్రధాని ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించి జాతికి అంకితం చేస్తారు, ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి శుభ సూచకం అన్నారు, స్థానిక నాయకులు ఇంటింటికి వెళ్ళి పెన్షన్ పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం అభివృధిని వివరించారు, ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది కెవిఎస్ సత్యనారాయణ , నాగలక్ష్మి , టీడిపి, బిజెపి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



విజయవాడ, జూలై 30 (నేటి శుభోదయ):-విజయవాడ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఏ. రవీంద్రరావు, అడిషనల్ కమిషనర్ ఎస్ డి ఎస్ డబ్ల్యు కే శకుంతల గురువారం సాయంత్రం నగరంలో వర్షాల నేపథ్యంలో నీరు నిలిచే అవకాశం ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారితో కలిసి బెంజ్ సర్కిల్ నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో బ్రిడ్జి వరకు పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ, ఎక్కడా వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట వెంటనే డీ-వాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఫీల్డ్ సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. అదనపు కమిషనర్ (ఎస్‌జిఎస్‌డబ్ల్యూ) కే. శకుంతల సర్కిల్-3 పరిధిలో వర్షపు నీటి నిలువ ఉండే ప్రాంతాలను పరిశీలించి, నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పారిశుద్ధ్య విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారు.

### బాపట్లలో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఏకాదశ కలశాభిషేకం



బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్)జులై 30:బాపట్ల ఆర్టీసీ పాత బస్టాండ్ వద్ద వెలసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గురువారం విశేష పూజా కార్యక్రమాలు అంబరాన్ని అంటేలా జరిగాయి. పరాభవ నామ సంవత్సర ఆషాడ మాస బహుళ పాడ్యమి, స్వామివారి జన్మ నక్షత్రం అయిన శ్రవణ నక్షత్రంను పురస్కరించుకుని ఈ పవిత్ర వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి ఏకాదశ కలశాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా గోవిందా నామస్మరణతో మార్మోగింది.

## పౌర హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -- తహసీల్దార్ షేక్ సలీమా




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జూలై 30:బాపట్ల మండలం బేతపూడి గ్రామంలో మండల తహసీల్దార్ ఎస్.కె. సలీమా అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.కె. సలీమా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, వర్ణం, లింగ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం లభించేలా రాజ్యాంగం హామీ ఇస్తుందని తెలిపారు. పౌరులు తమ హక్కులను తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు రాజ్యాంగం కల్పించిన విధులను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా, వివక్ష లేకుండా అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలో సామరస్యం, సమానత్వం, సామాజిక న్యాయం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పౌర హక్కుల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో మండల స్థాయి అధికారులు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆమె అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థుల సహకారాన్ని తహసీల్దార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.ఎంఇఓ నిరంజన్, ఎంపీడీవో బాబూరావు, డిప్యూటీ ఎంపీడీవో పల్నాటి శ్రీరాములు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి స్మార్ట్ పోలీసింగ్‌పై ప్రత్యేక శిక్షణ




బాపట్ల నేటి శుభోదయ(రవి కిరణ్) జులై 30 :పోలీస్ సేవలకు అత్యాధునిక సాంకేతికతను జోడించడమే స్మార్ట్ పోలీసింగ్ ద్వారా దొంగిలించబడిన వాహనాలు, వ్యక్తులను గుర్తించడం సులభతరం

మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల కోసం ప్రత్యేక సేవలు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్

పోలీస్ వ్యవస్థకు అత్యాధునిక సాంకేతికతను జోడించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే స్మార్ట్ పోలీసింగ్ లక్ష్యమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే ఉద్దేశంతో బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతులలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి ఐటీ కోర్ విభాగంలోని నిపుణులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు సత్వర, సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు జజుచీూ, చీూ+=×ణ, జజు×= వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించే విధానాన్ని వివరించారు. అలాగే జజ-360 మరియు సీసీటీవీ నెట్‌వర్క్ ద్వారా వ్యక్తులను గుర్తించడం, దొంగిలించబడిన వాహనాలను గుర్తించడం, సైబర్ నేరాల బాధితులకు వారి నగదును తిరిగి అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, దేవాలయాల వద్ద భద్రతా చర్యలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి అందించాల్సిన సేవలు, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిన బాధితులను రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో అధునాతన సాంకేతికత వినియోగాన్ని మరింత విస్తృతం చేసి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గౌరవ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు స్మార్ట్ పోలీసింగ్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో పోలీస్ స్టేషన్ అధికారులు, కంప్యూటర్ సిబ్బంది, రైటర్లకు శిక్షణ అందిస్తున్నామని, భవిష్యత్తులో మిగిలిన సిబ్బందికి కూడా ఈ శిక్షణను విస్తరించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ విధానం ద్వారా సైబర్ నేరాల బాధితులకు వేగంగా సేవలు అందించడంతో పాటు, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారికి త్వరితగతిన సహాయం చేయవచ్చని తెలిపారు. అలాగే జజ-360 ద్వారా దొంగిలించబడిన వాహనాల జాడ, తప్పిపోయిన వ్యక్తుల ఆచూకీ, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచడం వంటి అనేక సేవలను సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మరింత సమర్థవంతంగా అందించవచ్చని ఎస్పీ గారు వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ సి.హెచ్. చంద్రమౌళి , బాపట్ల పట్టణ, చీరాల 1టౌన్, చీరాల 2టౌన్ సిఐ లు, రాంబాబు, సోమశేఖర్, శశి కుమార్, ఐటీ కోర్ ఎస్ఐ నాగేశ్వరరావు , ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 61 వ వార్డు జనసేన పార్టీ ఆఫీసులో గురువులకు సత్కారం..

**- జనసేన నేత దుంగ దేవన్ రాజు ఆధ్వర్యంలో..**




( నేటి శుభోదయ జులై : 31 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 61 వ వార్డు జనసేన పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ , శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, ఆలయ ధర్మకర్త మరియు జనసేన పార్టీ 61వ వార్డు అధ్యక్షులు దుంగ దేవన్ రాజు గురువులను సాంప్రదాయ , సనాతన ధర్మాన్ని పాటిస్తూ.. గౌరవప్రదంగా ఘనంగా శాలువ కప్పి సత్కరించారు, మిఠాయిలు పంచిపెట్టారు, దేవన రాజు మాట్లాడుతూ.. ముందుగా గురువులకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు, గురువంటే చీకటి నుండి వెలుగులోకి నడిపించే దీపం, విద్యతోపాటు జీవిత పాఠాలు నేర్పేవారు గురువులు, గురువులు బోధనలు.. ఆశీర్వాదాలు వల్లే సమాజం అభివృద్ధి మార్గంలో పయనిస్తుంది, ప్రతి విజయం వెనుక గురువుల కష్టం.. ప్రోత్సాహం ఉంటుంది, మీలాంటి గురువులు ఇంకా ఎంతోమందికి దారి చూపాలని కోరారు, మీ ఆశీర్వాదం ఎప్పుడు శిష్యులపై ఉండాలని భగవంతుడు మీకు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని ప్రార్థించారు, గురువులు మాట్లాడుతూ.."గు" 'అంటే చీకటి "రు" అంటే చీకటిని పోగొట్టేది, నేటి విద్యార్థులు సాంకేతిక పరమైన అభివృద్ధితో అభివృద్ధి మార్గంలో నడుస్తున్నారు, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గురువులను గౌరవిస్తూ.. క్రమశిక్షణగా ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థానాన్ని చేరుకుంటూ జీవించాలని కోరారు, గురు స్థానం ఎప్పుడూ ఉన్నతంగానే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ రిటైర్డ్ టీచర్ తవిటి నాయుడు మాస్టారు, ఐ ఎం ఎస్ ఇనిస్ట్యూట్ మరియు గిరి స్కూల్ అధినేత శేషగిరి మాస్టారు , చైతన్య స్కూల్ మగేందర్ మాస్టారు, డి ఏ వి స్కూల్ డి లక్ష్మి టీచర్ , విద్యార్థులు , తల్లిదండ్రులు జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జులై 30 (నేటి శుభోదయ):-ఎన్నికలకు ముందు కూటమి పార్టీ నాయకులు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు.తూర్పు లోని 3వ డివిజన్ లో 'డోర్-టు-డోర్' టీడీపీ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో డోర్-టు-డోర్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఒక్కొక్క ఇంటి దగ్గర మూడు నిమిషాల సమయం కేటాయించి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే ఐదు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆడపిల్లలకు నెలకు రూ.1500 ఇచ్చే పథకం ప్రభుత్వం నిధులు సమీకరించుకుని త్వరలో అమలు చేస్తామన్నారు. ఈ విషయాలను కూడా ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జిల్లాకు పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం ప్రయాణించే అవకాశం కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రం మొత్తం ప్రయాణిస్తున్నారని, ఇప్పటికే 97 కోట్ల టికెట్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా అందచేసినట్లు లెక్కలు తెలియజేస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల సంక్షేమ పథకాల అమలు కొంత కష్టంగా మారినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డెప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు సమర్థవంతంగా పాలన చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని గద్దె చెప్పారు. ప్రభుత్వం నిధులు సమీకరించుకుంటూ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళు తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పార్టీ నాయకులు గద్దె రమేష్, తాడి బాబూరావు, యలమంచిలి పండు, దయాల శిరీషా గాంధీ, గుళ్లపల్లి నారాయణరావు, వి.కృష్ణప్రసాద్, గుత్తికొండ కృష్ణ మోహన్, బండి సాయి కొమలి, గల్లా రవి రవి.శివలక్ష్మి, రాగాని సాయి, గుంజా ఏసు తదితరులు పాల్గొన్నారు.

## "అత్తిలి- అలంపురం రహదారి కష్టాల నుంచి 5 గ్రామాలకు విముక్తి ఎమ్మెల్యే

**బొలిశెట్టి విజ్ఞప్తి మేరకు రూ.3కోట్లు మంజూరు చేసిన సి.ఎం.. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశం"**



తాడేపల్లిగూడెం జులై 30 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):: గోదావరి పుష్కరాల దృష్ట్యా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి, ముఖ్యమైన గ్రామాలకు రహదారుల నిర్మాణానికిరూ. 19.80కోట్లు నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఒక లేఖను బుధవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయనను స్వయంగా కలిసి అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు . స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన గురువారం మీడియాకు ఈ విషయాన్ని వివరించారు. అత్యవసరంగా అల్లంపురం నుంచి అత్తిలి వరకు రహదారి నిర్మాణానికి రూ.3 కోట్లు వెంటనే మంజూరు చేశారని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారును ఆదేశించారని తెలిపారు . ఈ రోడ్డు నిర్మాణం చేయడం వల్ల అలంపురం, రావిపాడు,బి.కొండేపాడు, మీన వల్లూరు, రామచంద్రపురం గ్రామాల ప్రజలకు అవస్థలు తొలగుతాయని అన్నారు.గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల సరైన రహదారి లేక ప్రజలు ఆయా గ్రామాలకు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు వల్లూరుపల్లి, వీరంపాలెం, బి.కొండేపాడు తదితర ప్రముఖ దేవాలయాలను సందర్శించే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులను ముందస్తుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని లేఖలో వివరించానని అన్నారు.అలాగే దేవాలయాల పునరుద్ధరణ, క్యూ కాంప్లెక్సుల నిర్మాణం, ప్రాకారాల విస్తరణ, తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి షెడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, ఆలయాలకు వెళ్లే రహదారుల విస్తరణ, హైమాస్ట్ సోలార్ లైట్ల ఏర్పాటు, ప్రసాద తయారీ కేంద్రాల ఆధునికీకరణ, ఆలయ పరిసరాల సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరానని తెలిపారు. నియోజకవర్గంలోని రహదారుల అభివృద్ధికి పుష్కర నిధులు రూ.19.80 కోట్ల నిధులు చేయాలని మరో లేఖలో కోరారు. కోనాల రహదారి--జట్లపాలెం--దర్శిపర్రు--రాచర్ల మార్గం, తాడేపల్లిగూడెం --అనంతపల్లి రహదారి, ప్రతిపాడు--నిడదవోలు రాష్ట్ర రహదారి, విజయవాడ--విశాఖపట్నం జాతీయ రహదారిలోని పలు భాగాల అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు.పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి అవసరమైన నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలియజేశారు .తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో పుష్కరాల సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కుంచనపల్లి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బోడపాడు, గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం ముదునూరు, సీతారామ స్వామి వారి దేవస్థానం బి కొండేపాడు, విశ్వేశ్వర స్వామి దేవస్థానం బి. కొండేపాడు, వేణుగోపాల స్వామి దేవస్థానం దండగర, వీరేశ్వర స్వామి దేవస్థానం కొండ్రుపోలు,వీరేశ్వర స్వామి దేవస్థానం పెద తాడేపల్లి , మల్లేశ్వర స్వామి దేవస్థానం జగన్నాధపురం, వేణుగోపాల స్వామి వారి దేవస్థానం ఆరుళ్ల, మహాలక్ష్మి మహాకాళి అమ్మవార్ల దేవస్థానం పెంటపాడు, జనార్ధన స్వామి దేవాలయం పడమర విప్పరు, బాల వెంకటేశ్వర స్వామి దేవస్థా తాళ్ల ముదునూరుపాడు, లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తాడేపల్లిగూడెం, శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం ప్రత్తిపాడు వై జంక్షన్, బలుసులమ్మ అమ్మవారి దేవస్థానం తాడేపల్లిగూడెం, ఈ దేవాలయాల అభివృద్ధి కి నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రి ని కోరినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు.

టిడ్ కో కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశానని తెలిపారు.ప్రభుత్వం రూపొందించిన పి 4 విధానంలో ప్రజల భాగస్వామ్యం తో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కి వివరించానని తెలిపారు. మారంపల్లిలో రూ.60లక్షల తో రహదారి నిర్మాణం, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రూ.2కోట్లతో క్రీడా ప్రాంగణం అభివృద్ధి, 56మంది దివ్యాంగులకు రూ. 3000/-చొప్పున ప్రతినెలా ఎమ్మెల్యే సొంత నిధులు అందించటం, రూ.75లక్షలతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రూ. 2.55 కోట్లతో జూనియర్ కళాశాల నిర్మాణం,రూ. 60లక్షలతో ఇండోర్ స్టేడియం నిర్మాణం తదితర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తంచేసిఅభినందించారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు.

## నారా లోకేష్ కు మాత్రమే అవకాశం కల్పించటం..

**వెనుక చంద్రబాబు ఆంతర్యమేమిటో!**

**- ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ / సిబిఐ తో ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని ప్రధానమంత్రి కి తెలుగు శక్తి విజ్ఞప్తి- తెలుగువారి ఆత్మగౌరవాన్ని అగౌరపరిచారు- ఉత్తరాంధ్ర ఎమ్మెల్యే, ఎంపీలకు ప్రశ్నించే దమ్ములేదు - భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని తెలుగుశక్తి వ్యతిరేకిస్తుంది...**

**- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



( నేటి శుభోదయ జులై : 31 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) హిందు ప్రజల మనోభావాలను దెబ్బతీయటం కూటమి ప్రభుత్వానికి సరికాదని, భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని తెలుగు శక్తి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. నేటి ఉదయం అన్న ఎన్టీఆర్ సాక్షిగా ప్రమాణం చేసి మీడియా సమావేశానికి వెళ్లారు. గురువారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్‌లోని సోమజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాడు తెలుగుదేశం స్థాపకులు అన్న నందమూరి తారలరామారావు తెలుగు ప్రజల ఔన్నిత్యాన్ని ప్రపంచానికి చాటిచెబితే, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. తెలుగు ప్రజల ఆత్మాభిమానాన్ని అగౌరపరుస్తున్నారన్నారు. హిందూ సాంప్రదాయాలకు ప్రతీక, తెలుగు ఉభయ రాష్ట్రాలని, అటువంటి ప్రజల మనోభావాలను పక్కనపెట్టి, ప్రారంభోత్సవ కార్యక్రమ గోడ పత్రికలో, స్థానిక ఎమ్మెల్యేల ప్రస్తానం మరిచారని, లోకేష్ కు స్థానం కల్పించటంలో చంద్రబాబు ఆలోచన ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. భోగాపురం విజయనగరంలో భాగంకాగా, విశాఖపట్నం జిల్లాకు ప్రాధాన్యతనివ్వటం, ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేరు కూడా మరిచి, విజయనగరం ప్రజల మనోభావాలు పక్కన పెట్టారన్నారు. నెలిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం నాగా మాధవి పేరు కూడా లేదంటే, ఇది కూటమి ప్రభుత్వమని ఎలా అంటారన్నారు. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఇవేవి పట్టవని, ఒక్క సారి ఆలోచించుకోవాలన్నారు. కనీసం స్థానిక ఎంపీ కలిశెట్టి పేరును శిలాఫలకంపై యాదమరిచారని, విశాఖపట్నం ఎంపీని కూడా మరిచారని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్ర ఎమ్మెల్యే, ఎంపీలకు ప్రశ్నించే దమ్ములేదని, పదవులకోసం ఇంత దిగజారుతారని రాష్ట్ర ప్రజలు అనుకోకేదని, సీనియర్లున్న ఉత్తరాంధ్రలో ఒక్కరి పేరును కూడా సభా వేదికపైకి స్థానం కల్పించకుండా, నారా లోకేష్ కు మాత్రమే అవకాశం కల్పించటం వెనుక చంద్రబాబు ఆంతర్యమేమిటో ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలుగు ప్రజల కోసం ఎంత దూరమైన వెళ్తానని, అన్న ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడంలో ఎంత కష్టమైనా భరించి, తెలుగు ప్రజల కోసం ఏం చేయటానికైనా నేను సిద్ధమన్నారు. గోడపత్రికలో కనీస ధర్మాలు పాటించని మీరు, దేశ సేవా, ప్రజా సేవ ఎలా చేస్తారని, ఇదేనా సమాజానికి మీరిచ్చే విలువలని హెచ్చరించారు.

### ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ / సిబిఐ తో ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని ప్రధానమంత్రి కి తెలుగు శక్తి విజ్ఞప్తి

జీఎంఆర్ గ్రూప్ ఈ ప్రాజెక్ట్ కోసం కేవలం రూ. 4750 కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టిందని, మిగిలిన మౌలిక వసతులన్నీ ప్రభుత్వమే సమకూర్చిందని గుర్తు చేశారు. అయినప్పటికీ డొమెస్టిక్ ప్రయాణికుల నుండి డిపార్చర్ కి రూ. 835/-, అరైవల్ కి రూ. 355/-, అలాగే అంతర్జాతీయ ప్రయాణికుల నుండి డిపార్చర్ కి రూ. 1255/-, అరైవల్ కి రూ. 545/- వసూలు చేసేందుకు అనుమతులు ఇవ్వడం వల్ల సామాన్య, మధ్యతరగతి విమాన ప్రయాణికులపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జీఎంఆర్ సంస్థకు ఈ స్థాయిలో అయాచిత లబ్ధి చేకూర్చడం వెనుక లోకేష్ టీమ్ ప్రయోజనాలు దాగి ఉన్నాయని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ బహిరంగంగా ఆరోపించారు. ప్రయాణికులపై మోపిన ఈ అదనపు ఛార్జీలను తక్షణమే తొలగించి, సామాన్యులకు పెద్ద ఉపశమనం కలిగించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేవలం కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం ప్రజలను దోపిడీ చేయనివ్వద్దని, ప్రపంచవ్యాప్తంగా న్యూయార్క్, లండన్ బి తరహాలోనే విశాఖపట్నంలో కూడా పాత, కొత్త విమానాశ్రయాలు రెండింటినీ రాబోయే కొన్నేళ్ల పాటు సమాంతరంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి రూ. 4750 కోట్లు వెచ్చించినట్లు జీఎంఆర్ అంచనా వేసింది. పెట్టుబడి విలువ రూ. 400 కోట్ల లోపే ఉందని తెలిసింది. కాబట్టి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ / సిబిఐ లేదా ఏదైనా ఇతర ఏజెన్సీతో ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించాలని మేము ప్రధానమంత్రిని అభ్యర్థిస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం సుమారు రెండువేల ఎకరాల భూమి రైతుల దగ్గర తీసుకుని ఉచితంగా జిఎంఆర్ సంస్థకి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా రైతులకి పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించలేదు. రాష్ట్ర ప్రభుత్వం జిఎంఆర్ సంస్థకి భారీగా రాయితీలు ఇచ్చింది. భారీ పెట్టుబడి ముసుగులో, సమూహం ప్రయాణికుల నుండి వసూలు చేయడానికి భారీ యూజర్ డెవలప్‌మెంట్ ఫీజును నిర్ణయించింది. అనంతరం మాజీ కేంద్రమంత్రి, మాజీ విశాఖ ఎంపీ టీ.సుబ్బరామిరెడ్డి నివాసంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలిసి ఒక వినతిపత్రం సమర్పించారు.




## ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులతో.!

**- హోం మంత్రి అనిత సమీక్ష**




( నేటి శుభోదయ జులై :31 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం పర్యటన నేపథ్యంలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పోలీసు ఉన్నతాధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు ఉన్నతాధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని హోం మంత్రి అనిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, ప్రత్యామ్నాయ మార్గాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా సమర్థవంతమైన నిర్వహణ చేపట్టడంతో పాటు భద్రతా ఏర్పాట్లలో అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హోం మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు.

## వనితలకు కంబాల శ్రీనివాసరావు పట్టు చీరల కానుక....!

**- కోటి, కోటికేశవరంలో 2,000 మంది మహిళలకు పట్టుచీరలు పంపిణీ...!**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);కోరుకొండ మండలం కోటి, కోటి కేశవరం గ్రామాలలో బుధవారం రాత్రి నిర్వహించిన 'కంబాల కానుక వనితల వేడుక' పట్టు చీరలు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆయా గ్రామాల మహిళలు హరతులతో స్వాగతం పలికారు. గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువత అభిమానులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. కోటి గ్రామంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.గ్రామాలలోని ఆలయాలను దర్శించుకుని, పూజలు నిర్వహించి, గ్రామ దేవతలకు తొలి చీరలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాలలో మహిళల నుంచి విశేషా స్పందన లభించింది. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు కోటి గ్రామంలో 1150 మంది మహిళలకు, కోటి కేశవరం గ్రామంలో 850 మంది మహిళలకు ఉచితంగా పట్టుచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు, అభిమానులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్. బి.డి. రోడ్డు పనులు వేగవంతం చేయాలి..'

**- రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. - ఆగస్టు నెలాఖరుకు రాజానగరం - గాదరాడ రోడ్డు పనులు పూర్తి కావాలి..! - పుష్కరాల పనుల్లో కోరుకొండ దేవాలయం, దివాన్ చెరువు రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలి..!**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);నియోజకవర్గ పరిధిలోని ఎన్. బి.డి. (న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ ,ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో ఆయన ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపరచడమే లక్ష్యంగా నిర్దేశిత గడువుల్లోగా అన్ని రోడ్డు పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు ప్రధాన రహదారుల నిర్మాణాలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు.రాజానగరం - గాదరాడ రోడ్డు: ఈ రోడ్డు పనులను పూర్తి స్థాయిలో ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలి..కాపవరం - ముగ్గళ్ళ రోడ్డు: ఈ రహదారి పనులను సెప్టెంబర్ నెల మొదటి వారం నాటికి అందుబాటులోకి తేవాలి.చినకొండేపూడి - చీపురుపల్లి రోడ్డు: ఈ పనులన్నింటినీ అక్టోబర్ మొదటి వారం నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయాలి.

### - పుష్కరాల పనులకు ప్రత్యేక ప్రాధాన్యత..

రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరాల నిధుల కింద చేపట్టే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పుష్కర ప్రతిపాదనల్లో కోరుకొండ దేవాలయం రోడ్డు, శ్రీరాంపురం పోలీసు క్వార్టర్స్ రోడ్డు, దివాన్ చెరువు - పుణ్యక్షేత్రం రోడ్డు పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు..రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ ప్రగతి నివేదికలను అందించాలని ఆర్ అండ్ బి అధికారులకు ఎమ్మెల్యే బలరామకృష్ణ తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి శాఖకు చెందిన పలువురు అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్స్?పై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్?ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్?కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్?పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.



### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్ట్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.

### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.

### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు



తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...

### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసిన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్ట్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే రంగురంగుల లాలీపాప్ ను ఎవరైనా ఇష్టపడతారు.

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్




భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్‌తో, స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్‌కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్‌ఫోన్‌లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్‌లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్‌ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్‌లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్‌ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం పదునైన



వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్‌లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్‌లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీ కరించబడిన, చిప్‌సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్‌తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్‌ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్‌సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచురల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్‌పాయింట్‌లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్‌ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్‌లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్‌లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్‌ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్‌లు ఉన్నాయి. గూగుల్‌తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్‌పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్‌కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్‌సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.

### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు. కస్టమర్‌లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్‌బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Samsung.comని సందర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



: శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లు.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో





డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది. అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మద్యంలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మద్యంలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తు ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.


NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

